


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 10 నవంబర్ 2025 | 16 పేజీలు


గోదావరిఖని,
ప్రభాతవార్త; రోడ్డు విస్తరణ పేరుతో ఇటీవల గోదావరిఖని మున్సిపల్ అధికారులు కూల్చివేసిన 40కి పైగా దారి మైసమ్మప్రోచమ్మ ఆలయాల అంశం రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ, మతపరమైన ఉద్రిక్తతకు దారితీసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ కీలక నేత బండి సంజయ్ కుమార్ ఈ నెల 12న (మంగళవారం) కోల్ సిటీకి రానున్నారు. కూల్చివేతకు గురైన గుళ్ల పునర్నిర్మాణానికి ఆయన స్వయంగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో గోదావరిఖనిలో ఇప్పటికే రాజకీయం వేడెక్కగా, బండి సంజయ్ పర్యటన చుట్టూ భారీ భద్రత మరియు అసాధారణ పరిస్థితులు నెలకొనే అవకాశం కనిపిస్తోంది....

## ఉద్రిక్తత మధ్య గోదావరిఖనిలో బండి సంజయ్ పర్యటన..!

కూల్చివేసిన పోచమ్మ గుళ్ల పునర్నిర్మాణానికి శంకుస్థాపన



కోల్ సిటీలో హైటెన్షన్..

నవంబర్ 12న కేంద్రమంత్రి రాక...

2లో



## రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా

మంథనిరూరల్
ప్రభాతవార్త: మంథని ప్రాంతంలో అమాయకుల ప్రాణాలతో మెడికల్ మాఫియా చెలగాటమాడుతుంది. ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఆర్ఎంపీ వైద్యులు చికిత్సలు చేస్తూ ఏకంగా ఆసుపత్రులనే నిర్వహి స్తున్న సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అమా యక ప్రజలు ఆర్ఎంపీల చేతిలో బలవుతున్నారు. మంథని ప్రాంతంలో అర్హత లేని ఆర్ఎంపీలు అనుమతులు లేని ఆసుపత్రులను నిర్వహిస్తున్న విషయం తెలిసిన జిల్లా వైద్యాధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేస్తూ జేబులు నింపుకుంటూ చేతులు దులుపుకుంటున్నారు. మంథని ప్రాంతంలో ఆర్ఎంపి వైద్యంతో పలువురు మృతి చెందిన అధికారులు ఎలాంటి చలనం లేదు.

అర్హత లేని ఆర్ఎంపీలు ఆసుపత్రుల నిర్వహణ

అమాయకుల ప్రాణాలతో చెలగాటం

పట్టించుకోని అధికారులు

2లో



## 'కట్టు కోసం వస్తే... కాలు తీసేస్తా'

ఇష్టం వచ్చి నట్లు తిట్టి, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోమంటూ దుర్భాషలాట

బాధితుని పట్ల దుర్భాషలాడిన ప్రభుత్వ వైద్యుడు

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల్లో కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక చొరవ తీసుకొని డాక్టర్లను ప్రోత్సహిస్తూ రాష్ట్రంలోనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన నేపథ్యంలో ఓ డాక్టర్ బాధితుని పట్ల దురుసుగా ప్రవర్తించడం చర్చనీయాం శం అయ్యింది. 'మరో సారి కట్టు కోసం వస్తే... కాలు తీసేస్తా' అని వైద్యుడు అన్న వైనం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. ప్రభాతవార్త ప్రతినిధికి బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

2లో

### ఉద్రిక్తత మధ్య గోదావరిఖనిలో

# బండి సంజయ్ పర్యటన..!

**కూల్చివేసిన పోచమ్మ గుళ్ల పునర్నిర్మాణానికి శంకుస్థాప.**

**కోల్ సిటీలో హైటెన్షన్.. నవంబర్ 12న కేంద్రమంత్రి రా.....**

**గోదావరిఖని, ప్రభాతవార్త;** రోడ్డు విస్తరణ పేరుతో ఇటీవల గోదావరిఖని మున్సిపల్ అధికారులు కూల్చివేసిన 40కి పైగా దారి మైసమ్మ/పోచమ్మ ఆలయాల అంశం రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ, మతపరమైన ఉద్రిక్తతకు దారితీసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ కీలక నేత బండి సంజయ్ కుమార్ ఈ నెల 12న (మంగళవారం) కోల్ సిటీకి రానున్నారు. కూల్చివేతకు గురైన గుళ్ల పునర్నిర్మాణానికి ఆయన స్వయంగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో గోదావరిఖనిలో ఇప్పటికే రాజకీయం వేడెక్కగా, బండి సంజయ్ పర్యటన చుట్టూ భారీ భద్రత మరియు అసాధారణ పరిస్థితులు నెలకొనే అవకాశం కనిపిస్తోంది....



**గుళ్ల కూల్చివేత.. హిందూ సంఘాల ఆగ్రహ..**

గత కొద్ది రోజుల క్రితం గోదావరిఖని నగరంలో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా సుమారు 46 నుంచి 48 వరకు ఉన్న దారి మైసమ్మ (స్థానికంగా పోచమ్మగా పిలుచుకునే) ఆలయాలను మున్సిపల్ అధికారులు రాత్రికి రాత్రే కూల్చివేయడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఆటో డ్రైవర్లు, వ్యాపారులు, స్థానిక ప్రజలు నిత్యం పూజించే ఈ ఆలయాల కూల్చివేత హిందూ సంఘాలు, బీజేపీ, ఇతర హిందూవాద సంస్థల ఆగ్రహానికి కారణమైంది. హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆరోపిస్తూ పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తాయి.

**బండి సంజయ్ 48 గంటల సవాల్....**

ఈ వ్యవహారంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అత్యంత తీవ్రంగా స్పందించారు. కూల్చివేత చర్యలను ఖండిస్తూ, కూల్చివేసిన ఆలయాలను 48 గంటల్లోగా పునర్నిర్మించాలని గోదావరిఖని యంత్రాంగానికి, రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. లేనిపక్షంలో, దారికి అడ్డంగా ఉన్న మసీదులను కూడా కూల్చివేయాల్సి ఉంటుందని, అలా చేయని పక్షంలో తానే గోదావరిఖనికి వచ్చి దగ్గరుండి ఆ కూల్చివేతలను చేపడతానని ఆయన సంచలన హెచ్చరికలు జారీ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే గోదావరిఖని వస్తానని కూడా స్పష్టం చేశారు. ఆయన హెచ్చరికలు గోదావరిఖనిలో మతపరమైన ఉద్రిక్తతను అమాంతం పెంచాయి.

**పునర్నిర్మాణ శంకుస్థాపన.. భారీ జన సమీకరణ**

బండి సంజయ్ ఇచ్చిన అల్టిమేటం నేపథ్యంలో ఆలయాల పునర్నిర్మాణానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, కేంద్రమంత్రి స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. నవంబర్ 12న కూల్చివేతకు గురైన గుళ్ల స్థలాల్లో ఒకటైన ప్రాంతంలో పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది హిందూ సంఘాల కార్యకర్తలు, బీజేపీ నేతలు, స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు అంచనా వేస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని కేవలం శంకుస్థాపనగా కాకుండా, హిందువుల ఆత్మగౌరవాన్ని ప్రదర్శించే వేదికగా తీర్చిదిద్దాలని బీజేపీ, హిందూ సంఘాల నేతలు ప్రణాళికలు రచిస్తున్నారు.

**పార్టీ శ్రేణుల యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు**

బండి సంజయ్ పర్యటన ఖరారు కావడంతో పెద్దపల్లి జిల్లా బీజేపీ నేతలు, గోదావరిఖని పార్టీ శ్రేణులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు మొదలుపెట్టాయి. సభ నిర్వహణ, జన సమీకరణ, భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించాయి. స్థానిక నేతలు ఇప్పటికే కూల్చివేసిన గుళ్ల ప్రాంతాలను సందర్శించి భక్తులు, ప్రజలతో మాట్లాడుతున్నారు.

**మున్సిపల్ అధికారుల మౌనం:**

ఈ మొత్తం వ్యవహారంపై గోదావరిఖని మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రభుత్వం మౌనం వహించడం లేదా తక్కువగా స్పందించడం ఉద్రిక్తతను మరింత పెంచుతోంది. కేంద్రమంత్రి పర్యటన, దాని తదుపరి పరిణామాలు గోదావరిఖనిలో ఎలాంటి రాజకీయ, మతపరమైన మలుపు తీసుకుంటాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది. మున్ముందు ఏం జరగబోతుందన్నది రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది...

# ‘కట్టు కోసం వస్తే... కాలు తీసేస్తా’

**బాధితుని పట్ల దుర్భాషలాడిన ప్రభుత్వ వైద్యుడు**

**పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల్లో కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక చొరవ తీసుకొని డాక్టర్లను ప్రోత్సహిస్తూ రాష్ట్రంలోనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన నేపథ్యంలో ఓ డాక్టర్ బాధితుని పట్ల దురుసుగా ప్రవర్తించడం చర్చనీయాంశం అయ్యింది. ‘మరో సారి కట్టు కోసం వస్తే... కాలు తీసేస్తా’ అని వైద్యుడు అన్న వైనం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. ప్రభాతవార్త ప్రతినిధికి బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామానికి చెందిన ఈదునూరి నంబయ్య కుడి కాలు బొటన వేలుకు ఇన్ఫెక్షన్ కాగా గత 15 రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీ జరిగింది. దీంతో నంబయ్య రోజు వారిగా బ్యాండెడ్ కోసం వస్తే డాక్టర్ కిరణ్ తన పట్ల నిరక్ష్యంతో నీకు కట్టు కట్టనని దురుసుగా చెప్పడమే కాకుండా చివరి బ్రతిమిలాడగా, కింద పడి ఉన్న వేస్ట్ కాటన్‌తో కట్టు కట్టి పంపించాడని తెలిపాడు. వేస్ట్ కాటన్‌తో కట్టు కట్టడంతో మరుసటి రోజు తన కాలుకు మళ్లీ ఇన్ఫెక్షన్ ఎక్కువయ్యిందని బాధితుడు వాపోయాడు. ఈ క్రమంలో మళ్లీ డాక్టర్ వద్దకు వెళ్లగా మళ్లీ కట్టు కోసమని వస్తే నీ కాలు తీసేస్తానని ఇష్టం వచ్చి నట్లు తిట్టి, ఎవరికి చెప్పుకుంటావో... చెప్పుకోమంటూ ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడడని నంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలిపేందుకు ఓవైపు జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ కృషి చేస్తుంటే ఇలాంటి ఘటన ఒకటి చోటు చేసుకోవడం చర్చనీయాంశం మారింది. వైద్యులు ఇలా ఓ రోగి పట్ల దురుసుగా ప్రవర్తించడంపై విమర్శ లు వస్తున్నాయి. కాగా గతంలో డాక్టర్ కిరణ్ ఇటు రోగులతో, అటు పోలీసులతో సైతం వాగ్వివాదానికి దిగిన సందర్భాలు సైతం అనేకము న్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయంపై ప్రభాతవార్త ప్రతినిధి స్వయంగా పేషంట్‌తో కలిసి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌ను కలిసి వివరించగా, జరిగిన పరిస్థితి వివరాలు తెలియజేయగా, వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే శాఖపరంగా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఈ సంఘటనపై విచారణ జరిపి, డాక్టర్‌ను విధుల నుంచి తొలగించాలని బాధితుడు, పలువురు రోగులు అధికారులను కోరారు.

### శుభాల మాసం..

# కార్తీక మాసం...

**కాళేశ్వరంలో కొనసాగుతున్న కార్తీక సందడి..**

**గోదారి మాతకు పూజలు చేసి సైకత లింగాలను వదిలిన భక్తజనం**

**సామూహిక అభిషేక పూజల కొరకు బారులు తీరిన భక్తులు..**

**ఆదివారం సెలవు దినంతో పెరిగిన భక్తుల తాకిడి**

**ఆలయానికి రూ.5,73,000/- ఆదాయం**

మహదేవపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. త్రివేణితీరంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి గోదారి మాతకు పూజలు చేసి పసుపు కుంకుమలతో అరటిదొప్పల్లో దీపాలను వదిలారు. గోదావరి ఇసుకతో సైకత లింగాలను తయారుచేసి పూజించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి అభిషేక పూజలు చేశారు. శ్రీ శుభానంద దేవి అమ్మవారి ఆలయంలో మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అర్చకులకు దీపదానం చేశారు. ఉసిరి చెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి లక్ష వత్తుల దీపాలు వెలిగించారు. సామూహిక అభిషేక పూజల కొరకు ఆలయంలోని ప్రధాన మండపం వద్ద భక్తులు బారులు తీరారు. ఆలయ అధికారులు భక్తులకు ఉచిత త్రాగునీరు అందించారు. ఆదివారం కావడంతో త్రివేణితీరం, ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో సందడిగా కనిపించింది. సుమారు 40వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు అంచనా వేశారు. ఆదివారం ఆలయానికి వివిధ పూజలు, లడ్డు ప్రసాదాల ద్వారా రూ.5,73,000/- ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు.





### మంథనిలో రెచ్చిపోతున్న

# మెడికల్ మాఫియా

**అర్హత లేని ఆర్ఎంపీ లు ఆసుపత్రుల నిర్వహణ**

**అమాయకుల ప్రాణాలతో చెలగాటం**

**పట్టించుకోని అధికారులు**

**మంథనిరూరల్ ప్రభాతవార్త:** మంథని ప్రాంతంలో అమాయకుల ప్రాణాలతో మెడికల్ మాఫియా చెలగాటమాడుతుంది. ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఆర్ఎంపీ వైద్యులు చికిత్సలు చేస్తూ ఏకంగా ఆసుపత్రులనే నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అమాయక ప్రజలు ఆర్ఎంపీల చేతిలో బలవుతున్నారు. మంథని ప్రాంతంలో అర్హత లేని ఆర్ఎంపీలు అనుమతులు లేని ఆసుపత్రులను నిర్వహిస్తున్న విషయం తెలిసిన జిల్లా వైద్యాధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేస్తూ జేబులు నింపుకుంటూ చేతులు దులుపుకుంటున్నారు. మంథని ప్రాంతంలో ఆర్ఎంపి వైద్యంతో పలువురు మృతి చెందిన అధికారులు ఎలాంటి చలనం లేదు. మంథని మున్సిపల్ పరిధిలో కొందరు ఆర్ఎంపీలు గ్రామాల్లో ప్రధమ చికిత్స చేస్తూ ప్రజలకు వైద్య సూచనలు ఇవ్వాల్సింది పోయి పట్టణలో అర్హత లేకున్నా సొంతంగా ఆస్పత్రులు పెట్టి మెడికల్ షాపులను సైతం నిర్వహిస్తున్నారు. గతంలో మంథని ప్రాంతంలో ఆర్ఎంపీల వైద్యం వికటించి అనేకమంది యువతి, యువకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆర్.ఎం.పి ల ఆసుపత్రులకు వస్తే ఓపి బిల్లు లేదంటూ నిరుపేదల రాకను ఆసరాగా చేసుకొని ఒకే రకమైన మాత్రలు ఇస్తూ అవసరం లేకున్నా సెలైన్లు ఎక్కించి పంపిస్తున్నారు. తమకు ఇష్టమైన రీతిలో యాంటీబయాటిక్స్, నొప్పుల మాత్రలు అడ్డగోలుగా రాసి బలవంతంగా పేషంట్లతోని తమ మెడికల్ షాపులోనే మందులను కొనిపించి సొమ్ము చేసుకుంటున్నారు. అర్హత లేకున్నా మందులు అమ్మడం ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ ల బోర్డు పెట్టి లోపల మూడు రూములు ఐదు బెడ్లతో పేషెంట్లకు ట్రీట్మెంట్ చేస్తుండడం పట్ల అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మంథని పట్టణంలోని అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీలు నిర్వహించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పలు ఆస్పత్రులకు నోటీసులు ఇవ్వడంతోనే సరిపెట్టగా అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు అర్హత లేని ఆర్ఎంపీలు ఏర్పాటుచేసిన ఆస్పత్రు లను తనిఖీలు చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. అనుమతులేని పలు ప్రైవేట్ హాస్పిటల్ ల తోపాటు ఆర్ఎంపీలు సొంతంగా నిర్వహించి వైద్యం చేస్తున్న ఫస్ట్ఎయిడ్ క్లినిక్ ల పేరిట వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీల ఆసుపత్రులపై జిల్లా ఉన్నతాధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అనుమతిలేని ఆసుపత్రులపైన చర్యలు తీసుకుంటాం**

**గద్దలపల్లి పీహెచ్సీ వైద్యుడు సృజన్**

మంథని మండలంలోని గ్రామ పంచాయతీల పరిధిలో అనుమతులు లేని ప్రైవేటు ఆసుపత్రులు, ఆర్ఎంపీ నిర్వహించే ఆసుపత్రుల పైన చర్యలు తీసుకుంటామని గద్దలపల్లి పి హెచ్ సి వైద్యుడు సృజన్ తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రిల నిర్వాహన ఆర్ఎంపీల వైద్య చికిత్స గురించి “ప్రభాతవార్త“ ఆయనను వివరణ కోరగ ప్రజలు ప్రభుత్వ వైద్యశాలల ను సద్వినియోగం చేసుకోవాలని మండలంలో 11 హెల్త్ సబ్ సెంటర్లు, సి హెచ్ సి, మాత శిశు ఆరోగ్య కేంద్రం, గద్దలపల్లి పి హెచ్ సీ లు ఉన్నాయని వీటిలో ప్రభుత్వం పరంగా వైద్యులు, అన్ని రకాల వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయాని ఆయన తెలిపారు. మంథని ప్రాంతంలో అర్హత లేని ఆర్ఎంపీలు వైద్యం చేస్తున్నట్టు తమ దృష్టిలో ఉందని వాటిపైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంథని పట్టణంలో కేవలం నాలుగు ఆసుపత్రులకు మాత్రమే ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని మిగతా వాటికి లేవని వాటిపైన త్వరలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# విప్లవ పోరాటాలు ఉధృతం చేయాలి

## సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ





**గోదావరి ఖని, ప్రభాత వార్త:**
అమరులు అందించిన పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన విప్లవ పోరాటాలను తీవ్రతరం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. రాజన్న ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖనిలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు.
సభ ప్రారంభానికి ముందు విప్లవోద్యమంలో అమరులైన నాయకులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు....

### ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటం:

అనంతరం సభను ఉద్దేశించి కె. రాజన్న మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం ఆయుధాలు చేతపట్టి పోరాడి, శత్రువు తూటాలకు గుండెను ఎదురొడ్డి అమరులైన విప్లవ వీరులు చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, కొల్ల వెంకయ్య, చారుమంజుందర్, పొట్ల రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య లాంటి ఎందరో విప్లవ వీరులకు ఆయన జోహార్లు అర్పించారు. వీరంతా దోపిడీ కోటాలను కూల్చివేసి, ప్రజాయుద్ధ పంథాలో ప్రజారాజ్యం కోసం కృషి చేశారని తెలిపారు. మార్క్సిజంలెనినిజంమావో ఆలోచన వెలుగులో పేదల పక్షాన పోరాడి, దున్నే వానికే భూమి దక్కాలని భూస్వాములను ఎదిరించి వీరు అమరులయ్యారని పేర్కొన్నారు. ఈ అమరులంతా పీడిత ప్రజల హక్కులకై గొంతెత్తి పోరుచేసి, సమసమాజం కోసం నడిచిన అరుణ తారలని కొనియాడారు.

### ప్రభుత్వ విధానాలపై విమర్శలు:

ప్రస్తుతం దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ ఫాసిస్టు పాలనను వేగవంతం చేస్తుందని రాజన్న విమర్శించారు. ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ, దేశ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెడుతోందని ధ్వజమెత్తారు. అడవి సంపదను కొల్లగొట్టడానికి ఖఆపరేషన్ కగార్ఖ పేరుతో ఆదివాసీలను, వారికి అండగా ఉన్న మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఖఆరోగ్యారెంటీలఖ పేరుతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనకు వ్యతిరేకంగా, అమరులు అందించిన పోరాట స్ఫూర్తితో, వారి ఆశయసిద్ధి కోసం, బలమైన విప్లవోద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందని, ప్రజలు అందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ సభకు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ. నరేష్ అధ్యక్షత వహించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ, సహాయ కార్యదర్శి ఏ. వెంకన్న, పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. జ్యోతి, పార్టీ జిల్లా నాయకులు బి. అశోక్, చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ. రాజేశం, మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, డి. బుచ్చమ్మ, ఎం. దుర్గయ్య, కొంద్ర మొగిలి, ఎడ్ల రవికుమార్, ఆర్. రాయమల్లు, బండ పద్మ, ఎం. కొమరయ్య, ఈ. బాబు, ఎం. తిరుపతి, ధర్మేందర్, టి. రాయమల్లు, ఎన్. రాజేందర్, ప్రసాద్, శేఖర్, గడ్డి రాజు, దుర్గం పోశం, లింగయ్య, యూసఫ్ తదితరులతో పాటు సుమారు 100 మంది పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

---

# బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

## మాజీ కార్పొరేటర్ స్టాలిన్ గౌడ్ మాధవి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీ తను గెలి పించాలని మాజీ కార్పొ రేటర్ స్టాలిన్ గౌడ్ మాధవి ఒక ప్రకటనలో కో రారు. రామగుండం నియో జక వర్గం నుంచి వలస వెళ్లి జూబ్లీ హిల్స్‌లో ఎవ రైతే స్థిరపడ్డారో, ఎవరి కైతే ఓటు హక్కు ఉందో వారు రేపు జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని, అమలు కానీ హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. మిగిలిన ఆరు గ్యారెంటీలను అటుకెక్కించి తమాషా చేస్తూ కాలం వెళ్ళదిస్తున్నారని అన్నారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొని బంగారు తెలంగాణ సాధనకు బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు.

---

## ఘనంగా సమాచార హక్కుల చట్టం సాధన కమిటీ

# ప్రథమ వార్షికోత్సవ సంబురాలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



యైటింక్లయిన్‌కాలనీలో సమాచార హక్కుల చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ సంబురాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కమిటీ రాష్ట్ర కార్యదర్శి కండే సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబురాల్లో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్ హాజరై కేక్ కట్ చేసి పంచారు. ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా నిలవడం, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఒక కుటుంబంగా ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపే సదుద్దేశంతో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెంబర్స్ పొడిశెట్టి రాజు, కొంకటి విక్కీ, చాట్ల విగ్నేష్ కుమార్, నాంపల్లి, శేఖర్ తదితరులున్నారు.

---

# నేరాలు-దారుణాలు

## విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

**వేములవాడ, ప్రభాతవార్త:**



విద్యుదాఘాతంలో పాడి ఆవు మృతి చెందిన ఘటన బోయినపల్లి మండల పరిధిలోని స్తంబంపల్లిలో ఆదివారం జరిగింది. బాధితుడు ముత్యపు హన్మంత రావు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ సమీ పంలో ఆవు మేస్తుండగా ప్రమాద వశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్ ఆవుకు తగలడంతో కరెంట్ షాక్‌కు గురై ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ.60వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపాడు. తనకు జీవనాధారం ఆవేనని, ప్రతి రోజూ గ్రామ శివారులో మేపుతూ పాలను అమ్ముకొని జీవనం సాగిస్తానని, ప్రభుత్వం స్పందించి తనకు ఆర్థిక సహాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## తండ్రిపై కర్రతో తనయుడు దాడి

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



మెట్ పల్లి పట్టణంలోని బోయవాడకు చెందిన ఎల్ల గంగనర్సయ్య(75)పై అతని కుమారుడు అన్వేష్ ఆదివారం దాడికి పాల్పడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం.. గంగనర్సయ్య దంపతులకు ఇద్దరు కుమా రైలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు అన్వేష్(32) కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే గత ఫిబ్రవరిలో తల్లిపై దాడికి పాల్పడడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి అతన్ని రిమాండ్ కు తరలించారు. ఆ తర్వాత కొన్ని రోజులకు బెయిల్ పై బయటకు వచ్చాడు. అప్పటి నుంచి ఇంటి వద్దనే ఉంటున్న అతను.. ఆదివారం తండ్రిపై ఒక్కసారిగా కర్రతో దాడి చేశాడు. ఈ సంఘటనలో అతడికి తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు మొదట స్థానిక ప్రభుత్వాసుపత్రికి.. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ కు తరలించారు.

## బైకు అదుపుతప్పి ఇద్దరి యువకులు మృతి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**





సిరిసిల్ల మున్సిపల్ పరి ధిలోని రగడు ఎల్లమ్మ మూల మలుపు వద్ద ఆదివారం జరి గిన ఘోర రోడ్డు ప్రమాదం లో ఇద్దరి యువ కులు మృతి చెందారు .అతివేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టుకు బలంగా ఢీకొనడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరొకరిని కరీంనగర్ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు . జగిత్యాల జిల్లాకు చెందిన మణి చరణ్ పాలిటెక్నిక్ కాలేజీలో చదువుతున్నాడని తెలిసింది. తన అక్క పెళ్లి సందర్భంగా స్నేహితులకు ఆహ్వాన పత్రికలు ఇచ్చి, తిరిగి కరీంనగర్ వైపు ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై ఉన్న మరో వ్యక్తి రగుడు గ్రామానికి చెందిన శశి కుమార్ ను కరీంనగర్ తరలించగా ఆస్పత్రిలో మృతి చెందాడు .సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

---

## అధిక పరీక్ష రుసుము వసూలు చేసిన

# ప్రైవేటు పాఠశాలల అనుమతులు రద్దు చేయాలి

## ఏఐఎస్‌బీ జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచెందర్ డిమాండ్

**గోదావరి ఖని, ప్రభాత వార్త:**
ప్రభుత్వం నిర్ణయించిన పదో తరగతి పరీక్ష రుసుము కంటే అధికంగా వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల అనుమతులను వెంటనే రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బీ) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచెందర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదావరిఖని ప్రాంతంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుంచి పరీక్ష రుసుము కింద రూ.1,000 నుంచి రూ.1,500 వరకు అదనంగా వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.



### విద్యాశాఖ అధికారులు తనిఖీ చేయాలి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యాశాఖ అధికారులు తక్షణమే ప్రైవేటు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి, అధిక రుసుములు వసూలు చేసిన పాఠశాలల అనుమతులను రద్దు చేయాలని కోరారు. పరీక్ష రుసుము విషయంలో యాజమాన్యం ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే, మండల విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచించారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలు కనీస సౌకర్యాలు కూడా లేకుండా నిర్వహిస్తున్నాయని, వీటిపై కూడా అధికారులు దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, కనీస విద్యా అర్హత లేని వారితో బోధనలు చేయిస్తున్నారని రాంచెందర్ వ్యాఖ్యానించారు.

# ఈ రోడ్డు వేయండి మహా ప్రభో



మూడు కిలోమీటర్ల రోడ్డు కోసం
మూడు మండలాల ఎదురుచూపులు!
దశాబ్దాలుగా నెరవేరని మన్నెగూడెంతక్కలపల్లి తారు రోడ్డు కల!
పాలకులు మారిన రోడ్డు మారకపాయే





**భీమారంకథలాపూర్, ప్రభాతవార్త :** భీమారం, కథలాపూర్, కోరుట్ల మూడు మండలాల ప్రజల రవాణా కష్టాలకు పరిష్కారం చూపాల్సిన మన్నెగూడెం తక్కలపల్లి గ్రామాల మధ్య కేవలం మూడు కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణం దశాబ్దాలు గడుస్తున్నా కార్యరూపం దాల్చకపోవడంపై ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు మారుతున్నా, తమ కష్టాలు మాత్రం మారడం లేదని స్థానికులు వాపోతున్నారు. భీమారం మండలం మన్నెగూడెం గ్రామం నుండి కథలాపూర్ మండలం తక్కలపల్లి గ్రామాల మధ్య నిర్మించాల్సిన ఈ కీలక రహదారి కోసం భీమారం, కథలాపూర్ మండలాలతో పాటు కోరుట్ల మండల ప్రజలు కూడా దశాబ్దాలుగా నిరీక్షిస్తున్నారు. వరద కాలువే అసలు సమస్యకు మూలం!గతంలో భాగానే ఉన్న ఈ ప్రధాన రహదారికి సుమారు 15 సంవత్సరాల క్రితం మన్నెగూడెం తక్కలపల్లి మధ్య నిర్మించిన వరద కాలువ శాపంగా మారింది. కాలువ నిర్మాణం కారణంగా రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఆ తరువాత మరమ్మతులకు నోచుకోక, ప్రస్తుతం గుంతలతో బురదమయంగా మారి వర్షాకాలంలో బురదతో ప్రయాణానికి అత్యంత అసౌకర్యంగా, ప్రమాదకరంగా మారింది. ఈ మూడు కిలోమీటర్ల రోడ్డు పూర్తయితే మూడు మండలాల ప్రజలకు రవాణా సౌలభ్యం మెరుగుపడి, సమయం, ఇంధనం ఆదా అవుతుంది.పాలకులు మారినా... రోడ్డు మారకపాయే !ప్రభుత్వం మారినా, పాలకులు మారిన ఈ రోడ్డు మారకపాయేనని ఆవేదన నెలకొంది. ఈ రోడ్డు నిర్మాణం కొరకు గత ప్రభుత్వంలో అధికారులు, ఎమ్మెల్యేలకు అనేకసార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందని మన్నెగూడెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే వచ్చిన ప్రతిసారి వినతిపత్రాలు ఇవ్వడం, తమ కష్టాలు చెప్పుకోవడంతోనే కాలం గడిచి పోయిందని వారు పేర్కొన్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారి, పాలకులు మారినా తమ సమస్య మాత్రం అక్కడే ఉండిపోవడంతో ప్రజల్లో నిరాశ వ్యక్తమవుతోంది.ఎన్నికల్లో హామీలు.. గెలిచాక నిరీక్షణే!ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చిన ప్రతి ప్రజాప్రతినిధి "తాము గెలిస్తే సాధ్యమైనంత త్వరగా ఈ రోడ్డును పూర్తి చేస్తాం" అని హామీలు ఇవ్వడం పరిపాటిగా మారింది. గెలిచిన తరువాత రోడ్డు గురించి అడిగితే, "త్వరలోనే పనులు అయ్యేటట్లు చూస్తాం" అనే పాత మొక్కుబడి సమాధానమే వస్తుందని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటివరకు ఒక్క అడుగు రోడ్డు నిర్మాణం కూడా జరగలేదని వారు విమర్శిస్తున్నారు.కబ్జాల రూపంలో మరో సమస్యతారు రోడ్డు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు, ప్రస్తుతం ఉన్న రోడ్డు కూడా ఇరువైపులా అక్రమ కబ్జాలకు గురవుతుండటం మరో సమస్యగా మారింది. ఉన్న రోడ్డు సన్నబడి ప్రయాణానికి ఆటంకం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు.ప్రజల ముక్తకంఠ డిమాండ్ ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, మన్నెగూడెంతక్కలపల్లి రోడ్డు సమస్యను పరిష్కరించాలని, తక్షణమే తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. అలాగే, రోడ్డును ఆక్రమించిన కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1988 89 టెన్త్ బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలంలోని వెంకటాపూర్ గ్రామం వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కలకుంట్ల రాధాకృష్ణ పోతన నవీన్ కుమార్, కటుకూరు బుజ్జి, కిరణ్ కుమార్, శ్రీనివాస్, పరంధామ్,పరంజ్యోతి, శ్రీధర్, రాము తదితరులు పాల్గొన్నారు

## అనుమల్ల మహేష్ కు ఘన సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అనుమల్ల మహేష్ హైదరాబాద్ లోని సిఎస్ఐఆర్, సిసిఎంబి ఆఫ్ లో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తూ డాక్టర్ ఆర్ఎస్. ప్రకాశం పర్యవేక్షణలో, ఉస్మానియా నందు మైక్రోబయాలజీ డిపార్ట్మెంట్ శాఖాధిపతి అయినటువంటి ప్రొఫెసర్ బి.బీమా మార్గదర్శకత్వంలో "ఐచిప్ సపోర్టెడ్ ఐసోలేషన్, ఐడెంటిఫికేషన్ ఆఫ్ నావెల్ తెరపిటిక్ మైక్రోబ్స్ టు ట్రీట్ హైపర్ యురి సేమియా" అను అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించి నందుకు పరిశోధక విద్యార్థి అయినటువంటి అనుమల్ల మహేష్ కు ఇటీవలే డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టరేట్ పొందిన మహేష్ స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా వారిని వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తోట పెద్ద లింగారెడ్డి మిత్రులు సంకు నరేందర్, సల్ల లింగారెడ్డి,ఎండీ రాహేత్ పాషా, గండె నవీన్,బండ్ల అరవింద్,ఒరుగంటి సతీష్,తోట శేఖర్, అనుమల్ల వినయ్,కట్ల మధు, అనుమల్ల గణేష్,అడ్డగట్ల వినోద్, పుప్పాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన న్యాయ సేవల దినోత్సవము

పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు
ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం
న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పురుషోత్తం

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త నవంబర్ 9** నల్గొండ లోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థల్లో జరిగిన కార్యక్రమంలో జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ( ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ) రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ( టి ఎస్ ఎల్ ఎస్ ఏ) వారి ఆదేశాలతో న్యాయ సేవల దినోత్సవం పురస్కరించుకొని న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పురుషోత్తం రావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు సంస్థ ద్వారా వివరించడం జరుగుతుందని అన్నారు. పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు ప్రజలకు చట్టాలపై అవగాహనా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. లోక్ అదాలత్ నిర్వహించడం, కుటుంబ వివాదాలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. న్యాయ సహాయం అవసరం ఉన్న వాళ్ళు న్యాయ సేవ సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు . ఈ నెల 15వ తారీఖున జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో సివిల్ తగాదాలు, రాజి పడదగిన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, బ్యాంకు




రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు మొదలగునవి పరిష్కరించుకోగలరని ఆయన కోరారు. పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సహాయం అందిస్తూ న్యాయ సేవ అధికార సంస్థ కు మరియు ప్రజలకు మధ్యన వారధిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ. కట్ట అనంత రెడ్డి , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎన్ .భీమార్జున్ రెడ్డి, న్యాయ సేవ అధికార సంస్థ నామినేటెడ్ మెంబెర్ కట్ట వెంకట్ రెడ్డి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎం . లెనిన్ బాబు మరియు న్యాయ వాదులు , పారా లీగల్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ మహిళా కార్మికులకు చీరల పంపిణీ

డిండి, నవంబర్ 9, ప్రభాతవార్త,

డిండి గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న దంపతుల మొదటి కుమా రుడు మేకల శివ కుమార్ వివాహం చందనతో ఈనెల 16 ఆదివారం డిండి పట్టణంలోని వివిఎస్ ఫంక్షన్ హాల్లో జరగనున్న ఈ సందర్భంగా మేకల సాయమ్మ కాశన్న దంపతులు ఆదివారం డిండి గ్రామ పంచాయతీకి చెందిన మహిళా కార్మికులను పసుపు, కుంకుమలతో సత్కరించి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయమ్మ కాశన్న దంపతులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ మహిళా కార్మికులకు చీరలను అందజేయడం సంతోషాన్ని కలగజేసిందని గ్రామాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచే కార్మికులను మా కుమారుని వివాహం సందర్భంగా సత్కారించడం గొప్ప అనుభూతి ఇచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు.



## ప్రణాళికతో జనగణన నిర్వహించాలి

తిప్పర్తి నవంబర్ 9 ప్రభాతవార్త

ప్రణాళికతో జనగణన నిర్వ హించాలని తిప్పర్తి తాసిల్దార్ ఆర్. రామకృష్ణ అన్నారు మండలంలోని జనగణ కార్యక్రమంలో భాగంగా 2027 నిర్వహించి ఉన్న ప్రీ టెస్ట్ కార్యక్రమం అని మండలంలోని ఇందుర్తి. మామిడాల. ఆరెగూడెం. ఎల్లమ్మ గూడెం. గోదావరి గూడెం. యాపలగూడెం. సర్వారం. మరి గూడెం. తిప్పర్తి. జంగారెడ్డిగూడెం. రామలింగాలగూడెం. రాయినిగూడెం. గ్రామపంచాయతీలలో జనగణమన ప్రీ టెస్ట్ కార్యక్రమం ను నవంబర్ 10వ తేదీ నుండి 30వ తేదీ వరకు చేయనున్నట్లు తెలిపారు సంబంధించి ఇందుకుగాను 35 మంది ఎన్యూమరెటర్లు . 6 మంది సూపర్వైజర్లు ఇట్టి జనగణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. మండలంలో ని ప్రజలు జనగణ ప్రీ టెస్ట్ కార్యక్రమం సహకరించి విజయవంతం చేయాలని తాసిల్దార్ రామకృ తెలిపారు .

# ఓదెల మల్లన్న సన్నిధిలో సత్యనారాయణ వ్రతాలు

## కరపత్రాలు విడుదల చేసిన చైర్మన్ చీకట్ల మొండయ్య

ఓదెల, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ క్షేత్రం హరిహర క్షేత్రంగా విరధిల్లుతున్నటువంటి ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీకమాసం ఏకాదశి సందర్భంగా 15 నవంబర్ 2025. రోజున సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ,ఆలయ ఈవో బి సదయ్యతో పాటు ఆలయ డైరెక్టర్లు కలిసి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కరపత్రాలను విడుదల చేశారుఈ సందర్భంగా చైర్మన్ మొండయ్య మాట్లాడుతూ జిల్లాలో అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్నఅటువంటి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శివకేశవుల అత్యంత ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసంలో మన భాగ్య విశేషం చేత భక్తుల కోరిక మేరకు ఈ సంవత్సరం నుండి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతమును జరిపించడానికి దేవస్థానం చైర్మన్, ధర్మకర్తల మండలి నిర్ణయించడం జరిగిందని భక్తులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం లో పాల్గొని భగవంతుని అనుగ్రహానికి పాత్రులు కాగలరని కోరారు అదేవిధంగా భక్తులు పూజా కార్యక్రమానికి పాటించవలసిన నియమాలు వ్రతంలో పాల్గొను దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించి రావాలని పాల్గొనే భక్తులు తమ వెంట కలశం చెంబు రాగి లేక ఇతడి, స్టీల్ ప్లేట్లు రెండు, స్టీల్ గిన్నెలు చిన్నవి,ఉద్దరిని చెంచే



ఒకటి,కొబ్బరికాయలు 2 కొన్ని విడిపూలు మిగతా వ్రత సామాగ్రి ఆలయం నుండి సమకూర్చబడతాయని తెలిపారు ఈ వ్రతంలో పాల్గొనే జంటలు 500 రూపాయలు రుసుము చెల్లించి రసీదు తీసుకోవాలని కోరారు . సంప్రదించవలసిన నెంబర్లు. చీకట్ల మొండయ్య చైర్మన్మొబైల్ నెంబర్ 9849 77 8526 ఎ. నరసింహా చార్యులు అర్చకులు99 082 88 243 ఎం భూమయ్య రికార్డు అసిస్టెంట్ 96521 36 364 కు సంప్రదించి 500 రూపాయలు చెల్లించి రసీదు పొందవలసిందిగా జంటలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ దిగ్విజయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చైర్మన్ చీకట్ల మొండయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి సదయ్య జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి ధర్మకర్తలు ఉప్పల శ్రావణ్ కుమార్ తో పాటు ఒగ్గు పూజారులు సిబ్బంది పాల్గొన్నారు

# ర్యాగింగ్ పేరుతో 'పెళ్లి' కబుర్లు..!

## సరదా అంటున్న సీనియర్లు...


### బాధ్యత ఎవరిది..?

కొడిమ్యాల, ప్రభాతవార్త:









విద్యాసంస్థలు చదువుల పీఠాలుగా ఉండాల్సింది పోయి, పెళ్లి మంటపాలుగా మారిపోతున్నాయా..? జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల మళ్లీ వార్తల్లోకి ఎక్కింది. ర్యాగింగ్‌కి మరో రూపం ఇచ్చిన సీనియర్లు ఇద్దరు బీటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు పెళ్లి తంతు నిర్వహించడం, ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడం కలకలం రేపింది. సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కళాశాల ప్రతిష్ఠే కాకుండా, విద్యాసంస్థల శిక్షణా సంస్కృతిపైనే మచ్చ పడింది. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన తాజాగా వీడియోలతో బయటపడటంతో తల్లిదండ్రుల్లో ఆందోళన పెరిగింది. సరదా అని చెప్పినా ఈ చర్యలు విద్యార్థుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగానే ఉన్నాయని నిపుణుల అభిప్రాయం. విద్యాసంస్థలలో ఇటువంటి హెల్తీ ఇంటరాక్షన్ పేరుతో జరిగే వేధింపులు చివరికి ర్యాగింగ్ దిశగా దారి తీస్తాయని పలువురు హెచ్చరిస్తున్నారు.

### సరదా పేరుతో ర్యాగింగ్ - హద్దులు దాటిన హాస్యం!

ఫన్నీ ఇంటరాక్షన్ మాత్రమే అంటున్న సీనియర్ల మాటలు వినడానికి బాగానే ఉన్నా వీడియోల్లో కనిపిస్తున్న దృశ్యాలు మాత్రం ర్యాగింగ్ సంస్కృతికి నిదర్శనం అని చెబుతున్నాయి. చదువుల పేరుతో కాలేజీల్లో చేరిన విద్యార్థులు భవిష్యత్తు ఆర్కిటెక్టులు, ఇంజినీర్లు... కానీ మొదటి రోజు నుంచే ర్యాగింగ్ రూపంలో అవమానాలు భరించాల్సి వస్తే ఆ విద్యాసంస్థల విలువ ఏంటని తల్లిదండ్రులలో ప్రశ్నలు వ్యక్తమయ్యే అవకాశాలు లేకపోలేవు. యాంటీ ర్యాగింగ్ కమిటీ నిజంగా పనిచేస్తుందా..? విద్యార్థుల కదలికలపై పర్యవేక్షణ ఎలా ఉందన్న ప్రశ్నలు తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నరసింహా ఇచ్చిన వివరణ ప్రకారం క్యాంపస్‌లో ర్యాగింగ్ జరగలేదని, విద్యార్థులు సరదాగా గేమ్స్ ఆడుకున్నారని అంటున్నారు. అయితే అబ్బాయిలకు పెళ్లి చేసి వీడియోలు తీసేంతవరకు వెళ్లడం ఎంతవరకు సమంజసమో అనే ప్రశ్న మాత్రం ఇంకా సమాధానం పొందలేదు.

### ప్రిన్సిపాల్ వివరణలో గందరగోళం

కళాశాల ప్రిన్సిపాల్ నరసింహా ర్యాగింగ్ జరగలేదు... సరదా గేమ్స్ మాత్రమే..! అంటున్నారు. కానీ సరదా పేరిట అబ్బాయిలకు పెళ్లి చేసి వీడియోలు తీయడం, ఆ దృశ్యాలు బయటకు రావడం ఇవి నిర్వాహక పర్యవేక్షణ లోపం కాకపోతే మరేమిటి? అని ఈ పెళ్ళి తంతు వ్యవహారాలు కళాశాలలో నిర్వహించే సూచనలు ఉన్నాయా..! యాంటీ ర్యాగింగ్ కమిటీలు కేవలం పేరుకే ఉన్నాయా? లేక పండగల రోజు మాత్రమే కనిపించే అలంకార బోర్డుల్లా మారిపోయాయా? నాచుపల్లి ఘటన ఒక్క కళాశాలకు మాత్రమే కాకుండా, మొత్తం రాష్ట్రంలోని విద్యాసంస్థలకు హెచ్చరికగానే భావించాలి. ర్యాగింగ్ అనే సామాజిక వ్యాధిని అరికట్టే దిశగా కఠినమైన పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటు చేయకపోతే సరదా పేరిట జరిగే ఇలాంటి సంఘటనలు విద్యా వాతావరణాన్ని మార్చడానికి దారితీయనున్నాయా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పిల్లలు చదువుకోవడానికి పంపితే ఇలా ఆటల పేరుతో అవమానాలు భరించాలా? అనే ఆవేదన తల్లిదండ్రులలో వ్యక్తమవుతుంది. ప్రతీ సంవత్సరం యాంటీ ర్యాగింగ్ నిబంధనలు ఉన్నప్పటికీ, ఇలాంటి ఘటనలు తరచుగా చోటుచేసుకోవడం విద్యార్థుల తల్లిదండ్రులలో ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల్లో మానసిక భద్రతా వాతావరణం సృష్టించడం, కాలేజీ నిర్వాహకులు కఠిన చర్యలు తీసుకోవడం తప్పనిసరి. పిల్లలు చదువుకోడానికి పంపితే ఇలా సరదా పేరిట ర్యాగింగ్ చేయడం ఏ రకమైన బాధ్య? అనే ప్రశ్న తల్లిదండ్రుల మాటల్లో ప్రతిధ్వనిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తు నిర్మించాల్సిన కళాశాలలు సరదా పేరిట ర్యాగింగ్ కేంద్రాలుగా మారడం విచారకరం. జేఎన్టీయూ నాచుపల్లి ఘటన ర్యాగింగ్ ఇంకా చావలేదు, కేవలం రూపం మార్చుకుంది అని మరోసారి గుర్తు చేసింది. ఈ సరదాగా మొదలైన ర్యాగింగ్ పెళ్లి ఘటన ఎంత దూరం వెళ్తుందో మరి.

## ప్రజలను అరిగోస పెడుతున్న

# కాంగ్రెస్ ప్రభుత్వం

### మళ్లీ నమ్మి ఓటు వేస్తే మోసపోవడం ఖాయం

### బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను ఆశీర్వదించండి

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రజలను అరిగోస పెడుతుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు 2బెక్ ర్యాలీలో పాల్గొని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ పరిధిలో గల టోలిచౌకి, సూర్యనగర్, ఆదిత్యనగర్ ప్రాంతాల్లో కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు మళ్లీ నమ్మి ఓటు వేస్తే మోసపోతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం బూత్ ఇన్‌ఛారేజ్‌లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులున్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నవంబర్ 9, 2024 రోజున చంటి ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. కావున నవంబర్ 9, 2025 నాటికి మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా, జగిత్యాల జిల్లా అధ్యక్షులు వోడ్నాల రామారావు ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో కేకు కట్ చేసి ప్రథమ వార్షికోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ వోడ్నాల రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆఫీసుల్లో సామాన్య ప్రజానీకానికి సమాచార హక్కు చట్టం అందజేయడమే లక్ష్యంగా, ఈ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ద్వారా ప్రజలందరికీ దీనిపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్ప నిరంజన్, గట్ల ప్రకాష్, జిల్లా కన్వీనర్ బద్రి సృజన్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లికొండ సంతోష్ కుమార్, కస్తూరి వెంకటరమణ, ఉపాధ్యక్షులు గుట్ట రమేష్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు అబ్బూరి రాజనర్సయ్య, కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలే అజయ్, కోరుట్ల అధికార ప్రతినిధి కైలాస సాయి కృష్ణ, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు కంది చంద్రశేఖర రావు, జగిత్యాల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సయ్యద్ జహంగీర్, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు బుర్ర నాగరాజ్ తదితరులు వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# నిరుపేదల భరోసాగా సిఎం సహాయనిధి

**తిరుమలగిరి నవంబర్ 9 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన వంగూరి లింగయ్య యాదవ్ కు ముఖ్యమంత్రి సహాయనిధి 60,000. రూపాయల చెక్కుని కోల రమేష్ గౌడ్ చేతుల మీదగా అందజేసారు. ఈ సందర్భంగా కోల రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటిపాముల గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఈనెల 12 నుండి జరిగే ఉచిత క్యాన్సర్ పరీక్ష(స్క్రీనింగ్)శిబిరాలు మెటుపల్లి సర్కిల్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెటుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుముల శ్రీనివాసరావు అన్నారు.మండలం లోని వ్నిట్టపేట గ్రామంలో లయన్స్ క్లబ్ రెండవ జనరల్ బాడీ సమావేశం అధ్యక్షులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి,రిసెర్చి ఇన్నిట్యూట్ వారి సౌజన్యంతో మెటుపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 11మంగళవారం రోజు ఉదయం 9గంటల నుండి మధ్యాన్నం 3 గంటల వరకు,మల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 12న బుధవారం ఉదయం 9నుండి 3 గంటల వరకు, ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ ఆవరణలో13న గురువారం ఉదయం 9నుండి3 గంటల వరకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించ నునన్నట్లు, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి శిబిరాలను ముఖ్యంగా 30 సంవత్సరాల పైబడిన



మహిళలు, పొగాకు, మద్యం అలవాటు ఉన్నవారు,కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర కలిగిన వారు,ఇతర అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారు పరీక్షలు చేయించుకోవాలని కోరారు.క్యాన్సర్ ను ఆరంభ దశలో గుర్తిస్తే,నివారణ సులభతరం అవుతుందని,అలాగే నయం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈసమావేశంలో ట్రెసరర్ చంద్ర శేఖర్, మాజీ ప్రెసిడెంట్స్ ఇల్లేందుల శ్రీనివాస్,దొంతుల ఆంజనేయులు, గంగుల పండిత్,మహేష్,వెంకటస్వామి,నర్సింగ్ రావు,రఘుపతి రావు, తిరుపతి, శివ,మృత్యుంజయ్,జాప నారాయణ,దొంతుల పవన్, అల్లొండర్ గంగాధర్, జోగ జగదీశ్,జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## మినీ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలను విజయవంతం చేయండి

### జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముత్తయ్య రెడ్డి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24న మెట్ పల్లి మినీ స్టేడియంలో అస్మిత లీగ్ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. ఆదివారం విజయ సాయి సెంట్రల్ స్కూల్ విద్యార్థినీలతో పట్టణంలో అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనాలని ర్యాలీ నిర్వహించారు. ఇట్టి ర్యాలీని ముత్తయ్య రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేషనల్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేశంలోని 300 జిల్లాలో పోటీలు జరుగుతున్నాయని తెలిపారు. కాగా మన రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పోటీలు మెట్ పల్లి పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీల లక్ష్యం గ్రామీణ బాలికలను, మహిళలను క్రీడాకారులుగా తయారు చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో విజయ సాయి సెంట్రల్ స్కూల్ కరస్పాండెంట్ పుల్ల కపిల్ గౌడ్, జిల్లా అథ్లెటిక్స్ ఉపాధ్యక్షులు గజల్ రామ్ దాస్, మరి పెల్లి కార్తీక్, క్రీడా ఉపాధ్యాయులు మధు, భవాని తదితరులు పాల్గొన్నారు

# పసర లో హైవే పై చేవెళ్ల గుంత..?

### ఏ క్షణాన ఏ ప్రమాదంజరుగునో ప్రమాదాలకు నిలయంగా 163వ జాతీయ రహదారి.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర లో హైవే పైన పి ఎస్ ఆర్ గార్డెన్ ఎదురుగా చేవెళ్ల ప్రమాద గుంతలుగా ఏర్పడి, ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగునో ఆ స్థాయిలో భారీ గుంతలు తయారయ్యాయి. అలాగే జాతీయ రహదారి,ములుగు జిల్లా కేంద్రం నుంచి ఏటూర్ నాగారం 163వ జాతీయ రహదారి సుమారు 60 కిలోమీటర్ల మేర రహదారి అడుగడుగునా ఛిద్రంగా మారి ప్రయాణికుల పాలిట నరకప్రాయంగా తయారైంది. దీంతో పలు చోట్ల వాహన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇంత జరుగుతున్న, నేషనల్ హైవే అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తుండటంతో పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. జాతీయ రహదారి ములుగు చిన్న గట్టమ్మ, జవహర్ నగర్ టోల్గేట్ నుంచి లింగాపూర్ వరకు, చల్వాయి బుస్సాపూర్ నుండి పసర గుండ్ల వాగు వరకు, రహదారి వెంట గుంతలు గుంతలుగా ఏర్పడ్డాయి. నిత్యం ఇసుక వాహనాలు, చతిస్గడ్ రాష్ట్రానికి వెళ్లే భారీ వాహనాలు, ప్రయాణికులతో రద్దీగా ఉంటాయి. పసర పి ఎస్ ఆర్ గార్డెన్ పరిధిలో, జాతీయ రహదారి మధ్యలో రెండు ఫీట్ల లోతుతో, మూడు భారిగుంతలు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఆ ప్రాంతంలో ఉన్న స్థానికులు భారీ గుంతల వలన ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని, భారీ ప్రమాదం జరిగే విధంగా గుంతలు తయారయ్యా అని అంటున్నారు.అదే విధంగా కోటగడ్డ క్రాస్ రోడ్ లో కాంట్రాక్టర్ నిరక్ష్య పనుల వలన తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేస్తున్నారు. మరమ్మతులు చేసిన వారానికే రహదారి



మధ్యలో భారీ గుంతలు తయారవుతూ ఉంటేనే ఉంటాయి. రహదారిపై మరింత రద్దీగా వాహన రాకపోకలు నిత్యం సాగుతూ ఉంటాయి. రహదారిపై అధికారుల ఆలనా పాలనా లేక పెద్ద పెద్ద గోతులతో దారుణంగా తయారయ్యింది. దీంతో ఈ రహదారిపై వెళ్లే ప్రయాణికులు పలువురు ప్రమాదాలకు గురయ్యారు. కోటగడ్డ క్రాస్ రోడ్ లో, పి ఎస్ ఆర్ గార్డెన్ లో సమీపంలో, మండల కేంద్రంలో కాలేజీ, దుంపల్లిగూడెం క్రాస్ రోడ్ లో, పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఇకనైనా 163వ జాతీయ రహదారిని శాశ్వత మరమ్మతులు చేయాలని, ప్రజలు కోరుతున్నారు.

## పాము కాటు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రంగారావుపేట ను సందర్శించిన సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ టీం.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పాముకాటు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,భారతదేశంలో పాముకాటు ఒక తీవ్రమైన ప్రజా ఆరోగ్య సమస్య అని హైదరాబాద్ కు చెందిన సీఎస్ఐఆర్,సీసీఎంబి సైంటిస్ట్ లు పేర్కొన్నారు.ఈసందర్భంగా పాము కాటు వల్ల జరిగే మరణాలు,వివిధ ఆరోగ్య సమస్యలపై మండలంలోని రంగారావుపేట గ్రామాన్ని ఆదివారం వీరి బృందం సందర్శించారు.అలాగే ప్రపంచవ్యాప్తంగా సంభవించే మరణాలలో దాదాపు అర్ధ భాగం పాముకాటు వల్ల భారతదేశంలోనే సంభవిస్తాయని, దీంతో ఏటా వేల మంది మరణిస్తున్నారని పేర్కొన్నారు. పాముకాటు వల్ల అనేక మంది శాశ్వత వైకల్యాలతో బాధపడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామంలో పాము కాటు బాధితుల ఆరోగ్య వివరాలను తెలుసుకొని,పాము కాటు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు.వీరి వెంట మండల వైద్యాధికారి డాక్టర్ ఎలాల అంజిత్ రెడ్డి,చీఫ్ సైంటిస్ట్ కార్తికేయన్,కెనడా నుండి సైంటిస్టు సుమిత్,పరిశోధక బృందం శ్రీనివాస్, స్వప్నిల్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణే నా బాధ్యత

### విధులు నిర్వహిస్తున్న పసర ఎస్. ఐ.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలం లో ప్రజల రక్షణే నా బాధ్యతని పసర ఎస్సై అచ్చ కమలా కర్ విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం బుస్సాపూర్ గ్రామంలో జరిగిన దొంగతనం కేసు విచారణలో ఆయన చూపించిన ప్రత్యేక శైలి, నిబద్ధత అభినందనీయం...దొంగతనం జరిగిన వెంటనే ఆయన తక్షణమే స్పందించి విచారణ చేపట్టడం దొంగలను పట్టుకొని కేసు నమోదు చేయడం అభినందనీయం...తనదైన శైలిలో విచారణ జరిపి నిందితులను పట్టుకోవడం, క్రిమినల్ కేసులలో ప్రత్యేక ముద్ర వేయడం ద్వారా ఆయన పోలీసు వ్యవస్థకు మరింత వన్నె తెస్తున్నారు.సామాజిక భద్రతపై దృష్టిలో ఉంచుకొని కేవలం నేరాల విచారణకే కాకుండా, సీసీ కెమెరాల ఏర్పాటు, గుడుంబా, గంజాయి బ్యాచ్‌పై నిఘా, ఆకతాయిలపై చర్యలు వంటి వాటిపై దృష్టి సారించడం ద్వారా పసర ఎస్ ఐ. శాంతి భద్రతల పరిరక్షణకు, సమాజ భద్రతకు ఎంతగానో కృషి చేస్తున్నారు. అంతే కాకుండా విపత్తు సహాయక చర్యలలో వర్షాకాలంలో ముంపు ప్రాంతాలను సందర్శించి ముందుగానే హెచ్చరికలు జారీ చేయడం, సహాయక చర్యల్లో పాలుపంచుకోవడం ఆయనలోని సామాజిక బాధ్యతను, మాన`వత్వాన్ని తెలియజేస్తున్నాయి. గోవిందరావుపేట ప్రాంతంలో పసర ఎస్సై పనితీరు నిజంగా శభాష్ అనిపించుకునేలా ఉంది. ఆయన నిబద్ధత, పట్టుదల మిగతా పోలీసు అధికారులకు ఆదర్శప్రాయం అని చెప్ప వచ్చును...

## రవాణా రంగం కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

### సి ఐ టి యు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ .

**ప్రభాతవార్త ఏటూరు నాగారం నవంబర్ 9** ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులైన ఆటో, టాటా మ్యాజిక్, గూడ్స్, లారీ, కారు తదితర వాహ నాల డ్రైవర్ల అందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కొప్పుల రఘుపతి అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రత పేరుతో మోటారు వాహనాల చట్టం 1988 సవరణలు తీసుకొచ్చి జరిమాణాలు విపరీతంగా పెంచారని అదేవిధంగా చిన్న పొరపాట్లకి శిక్ష కాలం కూడా పెంచినారని వీటిని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి ఆటో, టాటా మ్యాజిక్, కారు , టాటా ట్రాలీలకు అడ్డాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాద బీమా సౌకర్యం, ఈఎస్ఐ సౌకర్యం కార్మికులందరికీ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అడవిలో పెట్టిన టోల్గేట్ చార్జీల నుండి స్థానిక వాహనాలకు మినహాయింపు నివ్వాలని అన్నారు. ఉపాధి కోసం డ్రైవింగ్ చేసుకుని బ్రతుకుతున్న రవాణా రంగ కార్మికులపై చీటికిమాటికి జరిమానాలు ఫైన్లు విధించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, జహీర్ అహ్మద్, రామ్మూర్తి, జలంధర్ రెడ్డి, ఓం ప్రకాష్, గోపి, అష్రఫ్, రంజిత్, హరినాథ్, చిరంజీవి, కిష్టయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వానర రహితకు ప్రతి ఒక్కరు సహకరించాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త*



:వానర రహిత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రమైన దృష్ట్యా గ్రామస్తులతో ఆదివారము సమావేశం నిర్వహించారు. కోతులు పట్టే వారితో మాట్లాడారు. గ్రామంలో కోతులు బెడద తీవ్రతై గ్రామస్తులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించి కోతుల బెడద నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. కోతులు పట్టేవారికి డబ్బులు చెల్లించవలసి ఉన్నందున ప్రతి ఇంటి యజమానులు కోతికి రూ. 300 చెల్లించాల్సింది ఉంటుందని తెలిపారు. కోతుల బెడద నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సమావేశంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోరు మోటర్ ప్రారంభం

*.తంగళ్ళపల్లి ప్రభాతవార్త..*




తంగళ్ళపల్లి మండలం లక్ష్మీ పూర్ గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధులతో వేసిన బోరు మోటర్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరెపల్లి బాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి 10 కోట్లు కేటాయించగా లక్ష్మీ పూర్ వాటర్ ప్లాంట్ కోసం రెండు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో బోర్ వేసి మోటార్ బిగించడం జరిగిందని పేర్కొన్నారు. నిధులను మంజూరు చేసిన ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ ఇంఛార్జ్ కె కె మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ లకు గ్రామస్తులు తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ కమిటీ మెంబర్ పబ్బా ముత్తయ్య, నల్లగొండ లక్ష్మీ రాజం, గడ్డం అజయ్, తక్కల్ల ప్రశాంత్, నందగిరి ఆంజనేయులు, మైలారపు రఘు, బుర్ర వినయ్, అట్టెల చందు, తక్కళ్ళ ఆంజనేయులు, నాగరాజు, కిట్టు, నవీన్, గణేష్ తదితరులు

## ప్రశాంతంగా ముగిసిన పద్మశాలి సంఘం ఎన్నికలు

పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా దూడం శంకర్ ఎన్నిక

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:*



సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు మధ్యంతరంగా నిలిచి పోయిన ఎన్నికలు ఎట్టకేలకు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయి. ఇప్పటికే కార్యవర్గం మొత్తం ఏకగ్రీవంగా 5 డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో జరిగాయి మిగిలిపోయిన ఐదు డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి ఎన్నికల అధికారి భూపతి ఫలితాలను ప్రకటించారు. 39 మంది డైరెక్టర్లలో కొన్ని కొంతమంది ఏకగ్రీవం కాగా మరికొంతమందికి ఎలక్షన్స్ నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మరియు డైరెక్టర్లకు నియామక పత్రాలను అందించారు. అనంతరం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మరియు డైరెక్టర్లను పూలమాలలు సాల్వలతో ఘనంగా సత్కరించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు . పద్మశాలి సంఘ ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎన్నికల అధికారి భూపతి శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా దూడం శంకర్, ఉపాధ్యక్షులుగా గాజుల బాలయ్య, మోర రవి, ప్రధాన కార్యదర్శిగా మండల సత్యం, కోశాధికారిగా లక్ష్మీ నారాయణ, సహాయ కార్యదర్శిగా కోడం శ్రీనివాస్ ,లు ఏకగ్రీవం అయ్యారు.

## బట్టుగూడెంలో.. కొనసాగుతున్న ప్రతిష్ట మహోత్సవాలు

*బీబీనగర్, నవంబర్ 9 ప్రభాతవార్త:*



మండలంలోని బట్టుగూడెం గ్రామంలో షిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కాటపల్లి భవాని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శివలింగ ప్రతిష్టాపన లో భాగంగా ఆదివారం దాన్యాధివాసం పూజలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సంజీవరెడ్డి నాయకులు శ్రీరామ నరసింహ్మా, గంగాదేవి జంగయ్య, నివాస్ రెడ్డి, రాములు, ఆలయ సిబ్బంది యశోద శ్రీనివాస్ , పురోహితులు విజయ్ కుమార్ శర్మ, శ్రీనివాస్ శర్మ రాజ్ కుమార్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 17న చలో ఢిల్లీ కార్యక్రమం

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



ఈ నెల 17 న చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ రాకేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రములో ఆదివారం ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి చేసిన దుండగునిపై ఇప్పటి వరకు చర్యలు చేపట్టక పోవడం బాధాకరమని, నిరసనగా దళితుల ఆత్మ గౌరవ ప్రదర్శన చెప్పడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు, మండల ఉపాధ్యక్షులు కాసుపాక సురేష్, ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్, బడుగు లింగం, సంపతి కొమురయ్య, తడ్కపెల్లి రాములు, ఎర్ర దేవరాజు, సావనపెల్లి ప్రభాకర్, కొమ్ముల మహేష్, బోయిని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కళావేదిక అధ్యక్షునిగా తిరుపతి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షునిగా ప్రముఖ సాహితీవేత్త తునికి తిరుపతి ఆదివారం ఎంపికయ్యారు. మండలములోని ముస్కానిపేట గ్రామానికి చెందిన తిరుపతికి సాహిత్య పంటలు పండించే కలం, కళను కాపాడే కర్తవ్యబోధ రెండూ మేళవించాయి. ఆయన ఆలోచనలతో, కవితా శక్తితో శ్రీ శ్రీ కళావేదిక సాహిత్య ప్రవాహం మరింత విస్తరించాయి. శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ సిఈవో కళారత్న శ్రీ కత్తిమండ ప్రతాప్ చే నూతనంగా జిల్లా అధ్యక్షులు గా నియమితులైన తిరుపతి కి పలువురు అభినందనలు తెలిపారు.

## మధుమేహంపై అవగాహన కార్యక్రమం

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మధుమేహంపై అవగాహన కల్పించి, నివారణ చర్యలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పబ్బ నాగరాజు, రామ్ రెడ్డి, గ్రామస్తులు, లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## మొదలు కాని తాత్కాలిక రోడ్డు పనులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

కాంట్రాక్టర్ నిరక్ష్యం ప్రాంత ప్రజలకు శాపములా పరిణమించింది. వర్షాలు తగ్గుముఖం పట్టిన గంభీరావుపేట మండలం లింగన్నపేట తాత్కాలిక రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారుల అలసత్వం ప్రాంత నాయకుల బాధ్యతరాహిత్యం నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం రెండేళ్లుగా పూర్తి కాకపోవడం, ప్రతి ఏటా తాత్కాలికంగా వేసిన రోడ్డు వరద ఉధృతికి కొట్టుకపోవడం ఆనవాయితీగా మారింది. మండల పరిధిలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు ఉప్పొంగి ప్రవహించి గంభీరావుపేట మండలం లింగన్నపేట తాత్కాలిక రహదారి వరద నీటితో కొట్టుకపోయి మూడు నెలలుగా ప్రాంత ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రం మీదుగా నడిచే బస్సులు సరైన సమయంలో నడవక నిత్యం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. సిద్దిపేట కామారెడ్డి కి ప్రధాన రహదారైనా లింగన్నపేట లో లెవెల్ బ్రిడ్జి అనాలోచితి నిర్ణయాలతో కూల్చివేయడం నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు రెండేళ్లుగా పిల్లర్ దశలోనే ములగడం ప్రతి ఏటా ప్రాంత ప్రజల రాకపోకులకు అవస్థలు తప్పడం లేదు. ప్రతి ఏటా కురిసిన భారీ వర్షాలకు ఎగువ మానేరు ప్రాజెక్టు ద్వారా వచ్చిన వరద నీటితో తాత్కాలిక రోడ్డు కొట్టుకపోవడం ఇక్కడ ఆనవాయితీగా మారింది. అప్పటి పూర్తి తాత్కాలిక రోడ్డు మరమ్మతులు చేయడం, ఆ తదుపరి వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు తాత్కాలిక రోడ్డు కొట్టుకపోవడం తప్ప నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి త్వరిగతిన పూర్తికి తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టు రెండు నెలలుగా నాన్ స్టాప్ గా పరవాళ్ళు తొక్కి ఇటీవల వర్షాలు తగ్గుముఖం పట్టి వాగు పై పులు సరిచేసి తాత్కాలిక రోడ్డు వేసే క్రమంలో ముంత తుఫాన్ ప్రభావంతో రెండు రోజులు భారీ వర్షాలకు తాత్కాలికంగా వేసిన రోడ్డుకు బుంగ పడింది. వర్షాలు తగ్గుముఖం పట్టి 10 రోజులు కావస్తున్న తాత్కాలిక రోడ్డు పనులకు మోక్షం కలగక మండల కేంద్రానికి, మండల కేంద్రం మీదుగా వెళ్లడానికి పలు అవస్థలు పడుతున్నట్లు ప్రాంత ప్రజలు వాపోతున్నారు. తక్షణము తాత్కాలిక రోడ్డు పనులు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



## జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ సెలెక్షన్స్

*మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త*

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్14, 17 బాల, బాలికల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ క్రీడా కారుల సెలెక్షన్స్ ఈ నెల 11న నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి దగ్గుపాటి విమల ఆదివారం తెలిపారు. పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఉదయం 9గంటలకు ప్రారంభం కానున్న సెలక్షన్ కిహాజరయ్యే క్రీడాకారులుబోనాఫైడ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు వెంట తీసుకు రావాలని కోరారు.

# ప్రభుత్వ ఆస్తులు కాపాడడం ప్రజాప్రతినిధుల బాధ్యత

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అక్రమనాకు గురైన ప్రభుత్వ ఆస్తులను కాపాడడం ప్రజాప్రతినిధుల కు బాధ్యత ఉంటుందని, అక్రమదారులకు వత్తాసు పలకడం సరికాదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఆదివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అక్రమనకు గురైన ప్రభుత్వ ఆస్తులు కాపాడడం ప్రజా ప్రతినిధులుగా బాధ్యత ఉంటుందని పేర్కొన్నారుప్రజా ఆస్తులను కాపడటం బాధ్యతగా ప్రజా ప్రతినిధులతో పాటు ప్రతి ఒక్కరూ భావించాలని పేర్కొన్నారునా ప్రజా జీవితంలో నా బాధ్యత నిర్వాహణలో భవిష్యత్‌కు ఉపయోగపడేలా ఎస్సా రెస్పీ ధరూర్ క్యాంపు ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని పేర్కొన్నారుదేవాదాయ ఆస్తులను సైతం కాపాడి దేవాలయాలకు అప్పగించడం జరిగిందన్నారు.మున్సిపల్ ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను భావించి కాపడటం బాధ్యతగా భావిస్తున్నా అన్నారు1952 లో జగిత్యాల పట్టణంలో పెట్రోలు, డిజిల్, కిరోసిన్ కోసం ఔట్‌లెట్ ఏర్పాటు కోసం 20 గుంటల స్థలం వివాదంపై కిబాలపై జరిగిందని డ్యాక్యుమెంట్ తెరపైకి వచ్చింది అన్నారు.దీనిపై అనేక అనుమానాలు కూడా ఉన్నాయన్నారుదారం వీర మల్లయ్య కు స్థలం వినియోగం కోసం మాత్రమే ఇచ్చారన్నారు1964 స్థల వివాదం తలెత్తింది.. అప్పుడు వారు ఓనర్‌షిప్ దాఖలు చేయలేదు ఎందుకు చేయలేదు చెప్పాలన్నారు1975 వరకు కిబాల పత్రం తెరమీదకు రాలేదు ఆ తర్వాత జిరాక్స్ పత్రం తెచ్చారు కరణం ఏమిటి అన్నారు.కిబాల ద్వారా జరిగిందని డ్యాక్యుమెంట్ తెరకెక్కించారు.. దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయి ఇప్పటికీ ఎందుకు యాజమాన్య హక్కుల పొందలేకపోయారు అన్నారుదార వీరమల్లయ్య ఉన్నాన్ని రోజులు కిబాల ఎందుకు తెరమీదకు రాలేదు చెప్పాలన్నారు.ఆయన చనిపోయిన తర్వాత మాత్రమే కిబాల పత్రం వచ్చిందంటే అనుమానాలకు తావిస్తుంది అన్నారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా యాజమాన్య హక్కులపై ఏ కోర్టులోనూ ప్రయత్నం చేయలేదు ఎందుకు చేయలేదన్నారుడివిజన్ బెంచ్ జడ్జిమెంట్‌లో చట్టపరంగా చర్యలు తీసుకునే వరకు కొనసాగించవచ్చని తీర్పుచెప్పారు అన్నారు1975 తర్వాత వారసులు కిబాల తెరమీదకు తెచ్చారు అంతకుముందు ఎందుకు తీయలేదని పేర్కొన్నారుఎక్కడా కూడా ఓనర్ షిప్‌పై ప్రయత్నాలు చేయలేదు కారణం ఏమిటి అన్నారుజిరాక్స్ పై అభిప్రాయం వ్యక్తం చేయటం సాధ్యం కాదని హైకోర్టు వెల్లడించింది అన్నారుమంచాల కృష్ణ ఒరిజనల్ కిబాలను హైకోర్టుకు, డివిజన్ బెంచ్‌కు దాఖలు చేయలేదు కారణం చెప్పాలని పేర్కొన్నారుకోర్టులో కేసు గెలువాలంటే ఒరిజనల్ డ్యాక్యుమెంట్ దాఖలు చేయాలి. ఎందుకు చేయలేదు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ పుప్పాల అశోక్ గాజుల రాజేందర్ రమేష్ రావు చల్లగాల రాజేందర్ కల్లపల్లి దుర్గయ్య రాధా కిషన్ రావు సురేందర్ రజనీకాంత్ పూర్ణచందర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త :





మండలం లోని పెంబట్ల గ్రామంలో దుబ్బ రాజేశ్వర క్షేత్రం సమీపంలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో వాసవి కన్యకా పరమే శ్వరిదేవి మాతను ఆదివారం మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి దర్శించుకున్నారు అయన తో పాటు ఆర్య వైశ్య సంఘం నాయకులు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## పాదయాత్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణ వాసవి మాతా భక్తులు ఆదివారం ఆధ్యాత్మిక కుటుంబం ధర్మశాల దగ్గర నుంచి పెంబట్ల వాసవి మాతా ఆలయం వరకు పాదయాత్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పట్టణంలో వైశ్యసంఘం అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగింది.వాసవి మాతా ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలి.ప్రపంచంలోనే అత్యధిక యువ శక్తి భారత దేశంలో ఉంది.యువత దేశానికి వెన్నెముక యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవాలి.నేటి యువత భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి భక్తి భావనతో మానసిక ప్రశాంతత కలుగుతుంది.నియోజకవర్గం లో అన్ని ఆలయాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగింది.మన మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలిఈ కార్యక్రమంలో జంబర్తి రాజ్ కుమార్ కోటేశ్వర రావు చంద్రమోళి అర్వపల్లి శ్రీనివాస్ సురేష్ వాసవి మాతా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ అడవాళ్ళ జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ బేగంపేట టూరిజం ప్లాజాలో తెలంగాణ టెలివిజన్ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన 24 క్రాఫ్ట్స్ సినీ కార్మికుల కార్తీక మాస ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర టి పి సి సిఅధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు , తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు కోమట రెడ్డి వెంకటరెడ్డి , మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి , 38 సినీ సంఘాల ప్రతినిధులు నటీనటులు , కార్మికులు,సీనియర్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీయు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## జగిత్యాల జిల్లా బీసీ,ఎస్సి,ఎస్టీ (జాక్) అధ్యక్షునిగా మనాల కిషన్

### ప్రధాన కార్యదర్శిగా పడాల శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




బీసీ ఎస్సి ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) జిల్లా అధ్యక్షునిగా మానాల కిషన్ ప్రధాన కార్యదర్శిగా పడాల శ్రీనివాస్ కార్యదర్శిగా సల్లూరి రాజు గౌడ్ జగిత్యాల పట్టణం అధ్యక్షునిగా గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ ను రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ నియమించారు. అనంతరం కిషన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి 42 శాతం రిజర్వేషన్ల అమలు అయ్యే విధంగా బీసీలు అందరు కలసికట్టుగా కృషి చేస్తూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని కోరారు. బీసీ ఎస్సి ఎస్టీ వర్గాలు అందరు కలిసినప్పుడే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని తెలియజేశారు. ఇక నుండి 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం బీసీ నినాదం ఉవ్వెత్తున నిర్వహిస్తామని బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలు సహకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే శీతకాలం పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి అమలు చేయాలనీ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ పదవులు ఇచ్చినందుకు అందరిని కలుపుకోనిపోతు అంకిత భావంతో పని చేస్తూ బీసీ ఎస్సి ఎస్టీ జాక్ ను ఉధృతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ కు జిల్లా కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యల పరిష్కారంకు రాజీ లేని పోరాటం

### సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా 5వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయిన హరి అశోక్ కుమార్‌ను సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్, టీ బిసి జేసి, సంఘాల ప్రతినిధులు సన్మానించారు. ఆదివారం జిల్లా సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో హరి అశోక్ కుమార్ మాట్లాడు తూ సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, బీసీ ల, సమస్యల పరిష్కారం, సంక్షేమ ము కోసం రాజీ లేని పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథమ్, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి. సీ. హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, టీ బీసీ జే ఏ సీ జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్, వివిధ సంఘాల నాయకులు పి. అశోక్ రావు, బి. రాజేశ్వర్, భూమాచారి,కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, బొబ్బటి కరుణ, సింగం పద్మ,తదితరుల పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టం అంచనా నివేదికలు సమర్పించాలి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

మొంథా తుఫాన్ నష్టం అంచనాలు,క్షేత్ర స్థాయిలో పొలాలను సందర్శించి పక్కాగా వ్యవసాయ అధికారులు నివేదిక తయారు చేయాలని, ఏ ఒక్క నష్టపోయిన రైతు మిగలకుండా ప్రతి ఒక్కరిని కవర్ చేయాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక



ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు.నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్టం అంచనా నివేదిక లు సమర్పించాలని అధికారులను ఆదేశించారు . పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు ఎంత మేరకు మరమ్మత్తులకు గురైందనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్ధం చేయాలని తెలిపారు.తాత్కాలిక మరమ్మత్తులు,శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు.విద్యుత్ శాఖ సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ వివరాలు అందించాలన్నారు.నీటి పారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటివనరుల వివరాలు సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారుచేసి నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలని మంత్రి ఆ ప్రకటనలో పేర్కొన్నారు..

# మంత్రి వివేక్ తో కలిసి విస్తృత ప్రచారం

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారం చివరి రోజైన ఆదివారం షేక్ పేటలో గ61, 62వ బూత్ లలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విస్తృత ప్రచారం నిర్వహించారు.రాష్ట్ర కార్మిక, గనుల శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సునీతా రావులతో కలిసి ఆయన గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూకాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపివ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే చేసి చూపించిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనాదిగా గరీబోళ్లకు అండగా ఉంటుందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, పార్టీ నాయకులు బండారు రమేష్, నందగిరి రవీంద్ర చారి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్,మోరపల్లి రమణారెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాస రావు, గోపు మల్లారెడ్డి, తొర్తి అరవింద్, వేల్పుల సంపత్ బి సంపత్, ఎగ్గని రమేష్ ఓదెలు దాసరి రమేష్ టి రాజయ్య, కీసరి వెంకటేష్ ఆరేపల్లి ఓదెలు, వి శ్రీనివాస్ జగన్ పడాల తిరుపతి, గడ్డం సంపత్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బండ మల్లేశం, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ధ్యావ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, ఇర్ఫాన్, కొమ్మెర రవీందర్ రెడ్డి, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, గుడాల శ్రీకాంత్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది పవిత్రతను కాపాడుకుందాం.

**గోదావరి నది హారతి వ్యవస్థాపక అధ్యక్షులు మురళీధర్ రావు..**

*ధర్మపురి, ప్రభాతవార్త.*

గోదావరి నది దైవంతో సమానమని, అట్టి గోదావరి నదిని పవిత్రంగా కాపాడుకుందాం అని గోదావరి నది హారతి ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మురళీధర్ రావు అన్నారు. కార్తీక మాసం సందర్భంగా ధర్మపురి



క్షేత్రంలో మురళీధర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మురళీధర్ రావు తోపాటు శ్రీ దత్తగిరి ఆశ్రమ పిఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ జ్యోతిష్య పౌరాణికులు పాలెపు భరత్ శర్మ ఆధ్వర్యంలో, వేద పండితులు గోదావరి మాతకు ప్రత్యేక పూజలు



నిర్వహించారు . కార్యక్రమాన్ని ఉద్దేశించి మురళీధర్ రావు మాట్లాడుతూ గోదావరి నది అత్యంత పవిత్రమైనదని , గత 14 సంవత్సరాల నుండి గోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని కాపాడాలని, మాతృభూమి పట్ల భక్తి కలిగి ఉండాలని సూచించారు. గోదావరి నది జీవనది అని, కోట్లాదిమంది ప్రజలకు జీవనాధారంగా ఉపయోగపడుతుందని అన్నారు. అలాంటి నదిని ప్రతి ఒక్కరూ పవిత్రంగా ఉంచాలని, గోదావరి నదిలో స్నానం చేస్తే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని అన్నారు. అనంతరం పీఠాధిపతులు, వేద పండితులతో కలిసి గోదావరి నదికి హారతినిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో గోదావరి తీరంలో భక్తుల సందడి కనిపించింది. ఈ కార్యక్రమంలో గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర భోపాల్, రాష్ట్ర కార్యదర్శి దామెర రాం సుధాకర్ రావు, ఉత్సవ కమిటీ స్థానిక బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# ఘనంగా కేడిఆర్ జన్మదిన వేడుకలు

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో ఆయన అభిమానులు ఆలయంలో పలు




పూజా కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తమ నివాసంలో కేడిఆర్ యువ సేన ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. లాంగ్ లైవ్ దేవన్న అంటూ నినాదాలు చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది.. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి వీరారెడ్డి, కేతిరెడ్డి రాహుల్ రెడ్డి, నాయకులు మాతంగి లక్ష్మణ్, పొన్నాల సంపత్,రామంచ రాంరెడ్డి,ఎడ్ల బుచ్చిరెడ్డి, పోతురాజు దేవేందర్, మదన రాజేందర్, గడ్డి రమేష్,ఎడ్ల అంజిరెడ్డి,కేతిరెడ్డి తిరుపతిరెడ్డి,మాశెట్టి శివకృష్ణ,మడుపు శ్రీనివాస్ రెడ్డి,వేల్పుల మల్లయ్య,బిఆర్ఎస్ నాయకులు,కేడిఆర్ యువసేన సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# ఆంజనేయ స్వామి గుడికి 18 గుంటల భూమి విరాళం

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని గడిల హనుమాన్ల ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణం కోసం గ్రామానికి చెందిన ఒరుగంటి రాంరెడ్డి లచ్చవ్వ, ఒరుగంటి వీరారెడ్డి, నరసవ్వ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులైన ఒరుగంటి హన్మంతరెడ్డి, అరుణ దంపతులు, ఒరుగంటి రాజిరెడ్డి గంగవ్వ వారి సొంత ఉమ్మడి ఆస్తి ఇంటి నెంబర్ 417 గల పూర్తి విస్తీర్ణం గ్రామ గడీల ఆంజనేయ స్వామి దేవస్థానమునకు విరాళంగా 18 గుంటల భూమి గ్రామంలో పురాతన దేవాలయమైన ఆంజనేయస్వామి, శివలింగం గుడిని పునర్నిర్మించటానికి విరాళంగా ఉచితంగా అందించారు. వారి కుటుంబ సభ్యులైన ఒరుగంటి రామ్ రెడ్డి లచ్చవ్వ కుటుంబ సభ్యులందరికీ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామక మల్లినాథశాస్త్రి, తాడ వాసుదేవరెడ్డి, తాటి పెల్లి లింగారెడ్డి, కాసర్ల మహేందర్, తోట వెంకన్న, చట్ల వెంకటరాజం, పెండ్యాల సదానందం, గంప మదన్మోహన్, కంది శంకర్, మాజీ ఎంపిటిసి కత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మా ఇంటిని ఎవరో కూల్చి వేశారున్యాయం చేయండని వేడుకోలు

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన గుండ చంద్రయ్య యొక్క నివాస గృహాన్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు జేసీబి సహాయం తో కూల్చి వేశారని రోదిస్తూ ఆదివారం రోజున పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు విలేకరులతో చెబుతూ బోరుమన్నారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు వెంటనే రంగం లోకి దిగి విచారణ చేపట్టినట్లు ఎస్సై సాయికృష్ణ తెలిపారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం తమ తండ్రి మరణానంతరం నుండి ఇల్లు విడిచి వేరే గ్రామం లో ఉంటున్నామని, ఇంతలో మేము ఇంటిలో ఉండటం లేదని గ్రహించి ఇదే అదనుగా చూసి ఇంటిని పూర్తిగా ఎవరో కూల్చి వేశారని అందులో ఉన్న సామాను కూడా పూర్తిగా నేల మట్టం చేశారని ఆవేదన చెందుతున్నారు. ఇట్టి విషయం పై పోలీసులు చుట్టు పక్కల వారిని విచారణ చేయగా ఎవరు కూల్చి వేశారో తాము చూడలేదని అంటున్నారని పోలీసులు తెలిపారు. ఒక స్థానిక మహిళ మాత్రం బాధితుల ఇంటిని జేసిబి సహాయం తో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేయటాన్ని తాను చూశానని, వెంటనే ఇట్టి విషయం పై తాను 100కు డయల్ చేసినప్పటికి నెంబర్ కలవలేదని పోలీసులకు తెల్పినట్లు సమాచారం. తమ ఇంటిని కూల్చిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని, తాము కోల్పోయిన ఇంటిని తిరిగి



నిర్మించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నారు. అసలు ఇంటిని ఎవరు కూల్చి వేసింది పోలీసులు నిర్ధారణ చేయవలసి ఉన్నది. గ్రామస్థులు మాత్రం అయ్యో పాపం వారి ఇంటిని దౌర్జన్యంగా కూల్చి వేయడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి" నోటా హుజురాబాద్ మాట

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఏవైనా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆ ఎన్నికల్లో విజయం సాధించడానికి ఆ ప్రాంత నాయకులు, కార్యకర్తలతో కలిసి వారిలో ఒక కార్యకర్తగా కష్టించి పనిచేసి ఈ ఫలితాన్ని పొందడమే తన లక్ష్యామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదివారం హైదరాబాద్ లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో 2021 ఉప ఎన్నికల సమయంలో తాను ఒక నాయకుడిగా కాకుండా ఒక కార్యకర్తగా ప్రజల మనోభావాలకు అనుగుణంగా నేడు జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కంటే హుజురాబాద్ ఉప ఎన్నికలో ఆ ప్రాంత నాయకులతో కలిసి చాలా కష్టపడ్డనని, అయినప్పటికి ఆ ఉప ఎన్నికల్లో 2.5 శాతం నంవారం 3500 ఓట్లు రాగా తాము



అధైర్యపడలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యనించారు. ఆనాటి నుండి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మనోభావాలు, వారి అవసరాలు, వారి కష్టసుఖాలు తెలుసుకోని మరింత ముందుకు పోతున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రానున్న 3 సంవత్సరాలతో పాటు మరో 5 సంవత్సరాల పాటు 2024-2034 వరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి మీట్ ది ప్రెస్‌లో తేల్చిచెప్పారు. రేపు రానున్న 3 సంవత్సరాల తర్వాత 2024 ఎన్నికల్లో చేజారిపోయిన నియోజకవర్గాలను ఆ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు స్వీకారం చుట్టామని, రేపు 2029లో చేజారిపోయిన నియోజకవర్గాల అన్నింటిని రాజకీయాలు అతీతంగా అభివృద్ధి చేసి ఆ ప్రాంతాల మనోభావాలను పొందుతామని, తిరిగి హుజురాబాద్ ను కైవసం చేసుకుంటామని సిఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. తాను ఎక్కడికి వెళ్ళిన ఒక సిఎంగా కానీ, ఒక లీడర్ గా కానీ ప్రజల సమస్యల పై ఆలోచన చేయనని, ఆ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఒక కార్యకర్తగా వారి సాదకబాధకాలకు పరిగణలోకి తీసుకోని ఒక కార్యకర్తగా కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీట్ ది ప్రెస్‌లో వ్యాఖ్యనించడం పట్ల ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గంలో ఆ ప్రాంత ప్రజలు హర్షధ్వనులు వ్యక్తం చేస్తున్నారు. రేపు రానున్న 3 ఏండ్లలో హుజురాబాద్ నియోజకవర్గానికి మహర్ధశ పడుతుందని ఈ నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ స్థాయి ఉత్తమ కవితా పురస్కారం అందుకున్న కృష్ణమూర్తి గౌడ్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన జక్కు కృష్ణమూర్తి గౌడ్ అనే ప్రముఖ రచయిత, గాయకుడు, ప్రభుత్వ తెలుగు భాషోపాధ్యాయులు జాతీయ స్థాయి ఉత్తమ కవితా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ



పురస్కారం శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ, ఆర్యాణి సకల కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి 2025 రికార్డు కవితల పోటీలో లభించింది. ఎలా నేను మరువనూ అనే శీర్షికతో వ్రాసిన ఆయన కవిత అత్యుత్తమ కవితగా ఎంపికైంది. ఈ పురస్కారాన్ని ఫిలిం భవన్ కరీంనగర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రముఖ రచయిత, కవి, విమర్శకులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు పోర్ల వేణుగోపాల్ రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దూడపాక శ్రీధర్ చేతుల మీదుగా జ్ఞాపిక, శాలువా, బంగారు కంకణం, ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత... కేసు నమోదు...

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం చల్లూరు మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన పల్లపు వెంకట్, పల్లపు రాజయ్య లు ఎలాంటి అనుమతులు లేకుండా తమ ట్రాక్టర్లలో తరలిస్తుండగా అటు వైపు గస్తీ వెళ్తున్న పోలీసులకు ఎదురుగా వాటిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు.

## హుజూరాబాద్ వార్త

## హుజురాబాద్ ప్రతాపవాడలో అనుమానస్పదస్థితితో వృద్ధురాలు మృతి

### -- పోలీసుల విచారణ...

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడలో ఓ ఇంట్లో 70 సంవత్సరాల వృద్ధురాలు 4 రోజుల క్రితమే మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి పట్టణంలో కలకలం రేపింది. అద్దె ఇంట్లో ఉంటున్న వృద్ధురాలి ఇంటికి ట్రాన్స్ కో ఉద్యోగి విద్యుత్ బిల్లు కోసం రాగా ఇంటి నుండి దుర్వాసన వస్తుండడంతో ఇరుగుపొరుగువారికి ఈ విషయం తెలియజేసి స్థానిక పోలీస్ వారికి ఈ సమాచారాన్ని అందించారు.



ప్రతాపవాడలోని ఆ ఇంట్లో అద్దెకు ఉంటున్న పంపిరి పద్మ (70) తన 35 సంవత్సరాల అజయ్ కుమార్ కుమారుడితో నివాసం ఉంటున్నారు. తన కుమారుడు అవివాహితుడు. మహిళా నాలుగు రోజుల క్రితం మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తుండగా, అద్దె ఇంట్లో కొడుకుతో నివాసం ఉంటున్న పద్మ తన కొడుకు నాలుగు రోజులుగా కనిపించడం లేదని ఇరుగుపొరుగువారు తెలుపగా ఆమె కుమారుడికి పోలీసులు ఫోన్ చేసినప్పటికి ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉండడంతో మరిన్ని అనుమానాలు రేకిత్తితున్నాయి. వృద్ధురాలి మృతి పై ప్రతాపవాడలో పలు అనుమానాలు రేకిత్తుతుండడంతో హుజురాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ ఎండి. యూనస్ ఖాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన పై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## జమ్మికుంట పట్టణంలో శివ భక్తుల నగర సంకీర్తన

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంతో పాటు ఆబాది జమ్మికుంటలోని మహ దేవుని ఆలయంలో కార్తీక మాసం



సందర్భంగా గత 21 రోజులుగా శివునికి మహ పవిత్ర పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం తెల్లవారుజామున జమ్మికుంట పట్టణంలోని శివాలయం నుండి కార్తీక మాసం ఆరుద్ర నక్షత్రం కావడంతో అన్నపూర్ణ సేవా సమితి భావన భజన మండలి ఆధ్వర్యంలో తెల్లవారు 4 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు శివానామ సంకీర్తలు పాడుతూ పట్టణంలో ఆ బాలగోపాలాన్ని సృష్టించారు. శివ భక్తులకు పట్టణ ప్రజలు బ్రహ్మరథం పడుతూ మంగళహారతులు ఇచ్చారు.

## పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

### మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్

*నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*

పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం బుద్ధారం గ్రామం నందు తుఫాన్ కారణంగా సామినేని మురళి అనే రైతుకు చెందిన నష్టపోయిన వరి పొలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి పంట నష్టం వివరాలు సేకరించి ప్రభుత్వం పంపాలని ఆయన చెప్పారు.

### జూబ్లీహిల్స్ ఉప పోరులో ప్రణవ్ తో కలిసి

## హుజురాబాద్ నేతల ప్రచారం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప పోరులో మూడు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మధ్య త్రిముఖ పోటీ జరుగుతున్నప్పటికి పోటీ కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే ఉంటుందని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాల నుండి ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి ప్రచార కమిటి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకని రమేష్, జమ్మికుంట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు లంకదాసరి పద్మతో పాటు పలువురు నాయకులు రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం శ్రీనగర్ కాలనీలో సుడిగాలిలా ఇళ్ళిళ్ళు పర్యటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను, అభివృద్ధిని చూసి కాంగ్రెస్ కు ఓటు వేయాలని వొడితల ప్రణవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గడిచిన 15 రోజులలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి 100 పైగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రణవ్ వెంట ఉండి కాంగ్రెస్ అభ్యర్థి కోసం ప్రచారం చేయడం పట్ల సర్వత్రా హర్షం అవుతుంది. కాంగ్రెస్ అభ్యర్థి విజయం నూటికి నూరు శాతం తథ్యమని వొడితల ప్రణవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# కూల్చిన దారి మైసమ్మ గుడుల స్థల శుద్ధీకరణ

**గోదావరిఖనిలో హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమం**

**కూల్చివేతకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

గోదావరిఖని,ప్రభాత వార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల కూల్చివేసిన దారి మైసమ్మ గుడుల వద్ద హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు, స్థానిక ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే ఈ ఆలయాలను రాత్రికి రాత్రి కూల్చివేయడంపై హిందూ సంఘాలు, స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కూల్చివేసిన ప్రాంతానికి గోదావరి పవిత్ర గంగా జలాన్ని తీసుకువెళ్లి, ధ్వంసం అయిన ప్రాంతమంతా శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు.బీజేపీ డిమాండ్: కమీషనర్‌తో పాటు అధికారులు బాధ్యత వహించాలిఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్ మాట్లాడుతూ.. మున్సిపల్ అధికారుల చర్య రామగుండం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందని మండిపడ్డారు.నిరాధార ఆరోపణ: చిన్న చిన్న వీధుల్లో ఉన్న గుడులను అర్ధరాత్రి దొంగలు పడినట్లు కూల్చివేయడం అత్యంత అమానుషమన్నారు.బాధ్యులపై చర్యలు: ఈ దారుణానికి మున్సిపల్ కమీషనర్‌తో పాటు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

పునర్నిర్మాణం తప్పనిసరి



కూల్చిన స్థలంలో వెంటనే గుడి కట్టాలని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ విధానాలపై విమర్శలురాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంతూష్టికరణ విధానాలతోనే హిందువులపై దాడులు పెరిగాయని కోమల మహేష్ ఆరోపించారు. దేశంలో గతంలో హిందువులు ఇబ్బందులు పడిన ఘటనలు అనేకం ఉన్నాయని, దేశాన్ని మతం పేరుతో విభజించిన ఘనత కాంగ్రెస్ దే అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హిందూ సమాజంపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ శుద్ధీకరణ కార్యక్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు కొండపర్తి సంజీవ్, కోడి రామక్రిష్ణ, ఐత పవన్ కుమార్, ఆకాష్ గౌడ్, చెన్నూరి రమేష్, కటుకు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జీడీకే ఓసీ5 ప్రాంగణంలో బేస్ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన సింగరేణి సీఎండీ

**రామగుండం1 ఏరియా పర్యటనలో ఉత్పత్తి,**

**పర్యావరణ పరిరక్షణ పనుల పరిశీలన**

**నివాస క్వార్టర్లలో మెరుగైన సౌకర్యాలపై అధికారులకు ఆదేశాలు**

గోదావరి ఖని,ప్రభాత వార్త:





సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం (ఐఆర్ఎస్) ఆదివారం రామగుండం1 (ఆర్‌జీ1) ఏరియాలోని గోదావరిఖని ఓపెన్ కాస్ట్5 (జీడీకే ఓసీ5) ఉపరితల గనిని సందర్శించారు. ఈ సందర్భంగా జీడీకే ఓసీ 5 ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన బేస్ వర్క్‌షాప్‌ను ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారంభించారు.అంతకుముందు, సీఎండీ బలరాంకి ఆర్‌జీ1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ స్వాగతం పలికి, శాలువాతో సన్మానం చేసి, పూల మొక్కే అందజేశారు.ఉత్పత్తిపై సమీక్ష: ఓసీ5 వ్యూ పాయింట్ వద్ద క్వారీ ఆపరేషన్లను, ఓసీ5 ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్లతో కలిసి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ఓబీ (ఓవర్ బర్డెన్) తొలగింపు వంటి అంశాలపై సమీక్షించి వివరాలు అడిగి తెలుసుకున్నారు...పర్యావరణ పరిశీలన: జీడీకే ఓసీ5 ఎక్స్‌టర్నల్ డంప్ పైన 120 మీటర్ల ఎత్తులో సింగరేణి యాజమాన్యం పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన మొక్కల పెంపకాన్ని సీఎండీ పరిశీలించి, నూతనంగా మొక్కలను నాటారు.కార్మిక కాలనీల పరిశీలన: అనంతరం, రామగుండం1 ఏరియాలోని కార్మిక కాలనీలు, క్వార్టర్ల స్థితిగతులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. క్వార్టర్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని స్థానిక యాజమాన్యానికి, సివిల్ విభాగం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**సామాజిక బాధ్యత పనులు:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను కూడా ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తిరుమల్ రావు, ఆర్‌జీ1 జీఎం లలిత్ కుమార్, ఆర్‌జీ2 జీఎం బండి వెంకటయ్య, శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్, సివిల్ జీఎం వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ రాంమోహన్ రావు, ఎస్.ఓ టు జీఎం చంద్రశేఖర్, ఓసీ5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, డీజీఎం ఫారెస్ట్ కర్ణ, డీజీఎం సివిల్ వర ప్రసాద్, ఓసీ5 ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్, మేనేజర్ రమేష్, సీఎంఓఏఐ ప్రతినిధి పొనుగోటి శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య, ప్రభుదాస్, ఓసీ5 ఓబీ కాంట్రాక్టర్ నిఖిల్, ఇతర యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ కనెక్షన్ల కోసం దరఖాస్తులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 47వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో రవితేజ హెచ్‌పి ఏజెన్సీ వారితో ఉచిత గ్యాస్ కనెక్షన్ దరఖాస్తుల కార్యక్రమాన్ని నిర్వహించారు. రేషన్ కార్డు ఉన్న వారి నుంచి ఈ సందర్భంగా గ్యాస్ కనెక్షన్ దరఖాస్తులను స్వీకరించారు. త్వరలో నిరుపేదలందరికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్స్ పింగిలి రవీందర్ రెడ్డి, కొండా వసంత, పింగిలి సరిత, ఇరుగరాల శ్రీధర్, పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.



# సిఐటియు జిల్లా మహాసభల కరపత్రం విడుదల

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 15, 16 తేదీల్లో జరుగనున్న సిఐటియు జిల్లా 4వ మహాసభలను విజయ వంతం చేయాలని రామ గుండం సిఐటియు ఆఫీసులో కరపత్రంను నాయకులు విడు దల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కోశాధికారి ఏం రామాచారి మాట్లాడుతూ మహాసభల మొదటి రోజు ర్యాలీ, బహిరంగ సభ, రెండో రోజు ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు.ఈ మహాసభలో గత మూడు సంవత్సరాలుగా చేసిన పోరాటాలు సమీక్షించుకుని భవిష్యత్తులో చేయబోయే పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో నాయకులు నర్సింగ రావు, గుండు కనకయ్య, మగ్గిడి ఎల్లయ్య, మార్త పోచం, కీర్తి వెంకటేష్, ఆత్రం రమేష్, సమ్మయ్య, పల్లికొండ శ్రీని వాస్, కూనారం సంతోష్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**టిఆర్ఎస్‌డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



పెండింగ్లో ఉన్న 8వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలో ప్రభుత్వం చెలగాటమాడుతుందని టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ అన్నారు. బకాయిల విడుదలను నిరక్ష్యం చేయడం వలన ఫీజు రియంబర్స్మెంట్ మీదనే ఆధార పడి పనిచేస్తున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు కోట్లాది రూపాయల ఫీజు బకాయిలను ఇవ్వకపోవడంతో కళాశాలలోని ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో యాజమాన్యాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఆయా కళాశాలలను బంద్ చేయడం వలన పేద బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల చదువులకు తరచూగా ఆటంకాలు ఏర్పడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో ఇప్పటికీ వరకు ఎలాంటి చలనం కూడా లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. విద్యారంగా సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఇప్పటి వరకు విద్యా శాఖ మంత్రి కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇక్కనైనా పేద, మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టిఆర్ఎస్ డి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఫీజు పోరు దీక్ష కార్యక్రమంతోపాటు రోజు వారిగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రభుత్వ, సింగరేణి భూమిని ఆక్రమిస్తున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

రామగుండం మండలం అల్లూరు శివారు 84వ సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ, సింగరేణి భూమిని ఆక్రమిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అలుగు వెల్లి సంపత్ రెడ్డి, ఒరుగంటి శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో సింగరేణి సర్వే డిపార్ట్‌మెంట్ వారు సింగరేణి భూమికి హద్దులు నిర్ధారించారని, ఆ నిర్ధారణను ఉల్లంఘించి సదరు అక్రమణదారులు హద్దులు దాటి సింగరేణి స్థలాన్ని ఆక్రమిస్తున్నప్పటికీ ఆర్జీ 2 అధికారులు చూసి చూడని విధంగా వ్యవహరించడం వెనుక విషయం ఏమిటో తెలియడం లేదన్నారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సీజేఐపై దాడికి నిరసనగా చలో ఢిల్లీకి పిలుపు

**నవంబరు 17న కార్యక్రమం విజయవంతం చేయాలని**

**మంద కొమరమ్మ కాలనీవాసుల విజ్ఞప్తి**

గోదావరి ఖని,ప్రభాతవార్త:



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బి.ఆర్. గవాయిపై అక్టోబరు 6న జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఘటనకు నిరసనగా నవంబరు 17న ఛలో ఢిల్లీఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంద కొమరమ్మ కాలనీవాసులు పిలుపునిచ్చారు. శనివారం మంద కొమరమ్మ కాలనీలో నిర్వహించిన సమావేశంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రొంటాల రాధా మాట్లాడుతూ, “ఆకలి భరించినా అవమానం భరించలేం. రాజ్యాంగాన్ని ధిక్కరించేవారు దేశద్రోహులు,“ అని తీవ్రంగా వ్యాఖ్యానించారు. దేశ అత్యున్నత న్యాయమూర్తిపై దాడి జరిగినప్పటికీ, చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నాయకులు ప్రశ్నించారు. ఇది దేశభక్తులు, దేశద్రోహుల మధ్య జరుగుతున్న యుద్ధంగా అభివర్ణించారు. సీజేఐపై దాడికి నిరసనగా వేలాదిమంది ఢిల్లీకి తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ్ర అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మేం వేసే ప్రతి అడుగు భావితరాల భవిష్యత్తు,

రాష్ట్రాభివృద్ధి కోసమే కాంగ్రెస్ ను ఆదరించాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి.



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మేం వేసే ప్రతి అడుగు భావితరాల భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధి కోసమేనని, తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే మా ప్రభుత్వ అజెండా అని మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే బీఆర్ఎస్, బీజేపీ మాపై ఖిదుష్ప్రచారంఖి చేస్తున్నాయన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా శనివారం శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డి గూడలోని పలు కాలనీల్లో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ పాలనలో దొర్లిన తప్పులను సరిదిద్దేందుకు తీసుకున్న చర్యలను ఓటర్లకు వివరించారు. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని, ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నిరక్ష్యాన్లికి గురయ్యిందన్నారు. చాలా కాలనీలు, బస్తీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఇప్పుడు ఆ పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారో నిలదీయాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు. ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ... స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న నవీన్ యాదవ్ ను ఇక్కడ గెలిపించుకోవాల్సి న అవసరం ఉందన్నారు. అప్పుడే... ఇక్కడి ప్రజలు, నియోజకవర్గానికి మేలు జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ నియోజకవర్గం అభివృద్ధికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నిరంతరం రాష్ట్రాభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 10న జరిగే బీసీల ధర్మపోరాట దీక్షను విజయవంతం చేయండి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 9 (ప్రభాతవార్త) :



కాకతీయ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ ఈనెల 10నుండి 15వ తేదీవరకు ఎస్డీఎల్సీ మహాత్మ జ్యోతిరావు పూలే ప్రాంగణంలో బీసీల ధర్మపోరాట దీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈ దీక్షలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యోగులు, మేధావులు, కళాకారులు, అన్ని విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఈ దీక్షను విజయవంతం చేయాలన్నారు. ఈ బీసీల దీక్ష తెలంగాణ ఉద్యమ తరహాలో జరగబోతుందని, తెలంగాణ ఉద్యమం ఇదే ఓరగల్లు గడ్డ పైన కాకతీయ యూనివర్సిటీలో పురుడు పోసుకుందని, అదే గడ్డ నుంచి బిసి రిజర్వేషన్ల సాధన కొరకై పోరాటం శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ఇక్కడి నుంచే బీసీ ఉద్యమం కూడా ప్రారంభం అవుతుందన్నారు. అదే విధంగా విద్యార్థులతోనే ఏ ఉద్యమైనా బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్రసాధన కోసం ఆనాడు పిడికిలి బిగించి ఎందరో విద్యార్థులు త్యాగఫలితం మూలంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, అదే స్ఫూర్తితోనే నేడు బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో మేమెంతో మాకంత వాటా దక్కేంతవరకు కూడా పోరాటం ఆపేది లేదని గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాన్ని ఉధృతం చేసి కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే అంతవరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలయ్యేంతవరకు పోరాటం కొనసాగుతుందని బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధత చేసేంతవరకు, పోరాటాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగాల సుధాకర్, సుమన్ రాజ్, అజయ్ సింగ్, గణేష్, రాజశేఖర్, అన్వేష్, నితిన్, సాయి వరుణ్, రోహిత్, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలు అందించిన జ్ఞాన సరస్వతి సేవా దళ్ సభ్యులు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ అనుబంధంగా ఉన్న జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు తమ సేవలను అందించి పలువురు ప్రశంసలను పొందారు ఈ మేరకు కరీంనగర్ పట్టణంలోని సామూహిక శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలను నలుమచ్ రాధా మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించగా జ్ఞాన సరస్వతి సేవాదాల సభ్యులు దండే రమాదేవి నేతృత్వంలో పాల్గొని వారి సేవలను అందించారు ఈ సందర్భంగా వారిని నిర్వాహకులు అభినందించారు

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

మల్యాల, ప్రభాతవార్త



ఈనెల 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారానికి మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకై ఈ సందర్భంగా వారు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపునకై చొప్పదండి ఎమ్మెల్యే సత్యం సూచన మేరకు నాయకులు ప్రచార పర్వంలో కలిసి తిరుగుతున్నారు,

## విద్యుత్తు లైన్ల వెంట చెట్ల కొమ్మలు కొట్టివేత

మల్యాల ,ప్రభాతవార్త

మల్యాల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో టౌన్ ఫీడర్లో సోమవారం రోజు విద్యుత్తు లైన్ ల వెంబడి అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలు తొలగించడంతో పాటుగా ,సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ ఏ ఈ తెలిపారు,దీనివలన సోమవారం ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మల్యాల లోని గృహ వినియోగదాలతో పాటు వాణిజ్య వినియోగదారులకు విద్యుత్ సరఫరానిలిపి వేయడం జరుగుతుందని తెలిపారు, విద్యుత్ సరఫరా లో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు,

## శ్రీ కోదండ రామాలయంలో కార్తీక వనభోజనాలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండల కేంద్రంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం శ్రీ కోదండ రామాలయంలో ఉసిరి చెట్టు కింద కార్తిక వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో గత చాలా సంవత్సరాల నుంచి కార్తీక ఉసిరి వనభోజనాల కార్యక్రమాలను ఆలయ అధ్యక్షుడు పెండం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ సంప్రదాయ పద్ధతిలోనే కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పెండెం శ్రీకాంత్ తెలిపారు. కార్తీక మసంలో ఉసిరి చెట్టు కింద వనభోజనాల కార్య క్రమమును నిర్వహించడం ద్వారా భక్తులకు స్వామివారి కృపా కటాక్ష ములు లభిస్తాయి అన్నది ఇక్కడి భక్తజన నమ్మకం దానిలో భాగంగానే ఆయన కార్తీక మాస ఉసిరి వనభోజనాల కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.

# చొప్పదండి వార్త

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చొప్పదండి ప్రభాతవార్త ,



చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 20082010 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు ఏ మేరకు జూలపల్లి మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద గల లక్ష్మీ నరసింహ కళ్యాణ మండపంలో వైభోగంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా అప్పటి తెలుగు ఉపన్యాసకులు ప్రస్తుతం కరీంనగర్ కార్ఖానా గడ్డ సైన్స్ వింగ్ తెలుగు ఉపన్యాసకులు ఎన్ .ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను కలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు విద్యార్థులు వారి జీవితంలో ఎదిగినప్పుడు ఉపాధ్యాయులకు ఎంతో సంతృప్తి కలుగుతుందని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు నేవూరి ప్రేమ్ సాగర్ కామర్స్ అధ్యాపకులు కరుణాకర్ అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

## జూబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తథ్యం

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి అన్నారు ఈ మేరకు ఆయన మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో విజయం వరిస్తుందని అన్నారు ప్రజా సంక్షేమానికి రేవంత్ రెడ్డి సర్కార్ కట్టుబడి ఉండి కృషి చేస్తుందని ప్రజలు దానిని గమనిస్తు న్నారని అన్నారు అవినీతి లేని పరిపాలనను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు బిఆర్ఎస్ బిజెపిల అడ్రస్సు గల్లంత అవుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఎదురులేని శక్తిగా ఉందని దీని తట్టుకునే శక్తి ఏ పార్టీకి లేదని అన్నారు

## కొండగట్టులో తప్పిపోయిన బాలుడిని అప్పగించిన పోలీసులు

మల్యాల, ప్రభాతవార్త




మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంలో కొండగట్టు ఆంజనేయ స్వామి వారి ఆలయంకు దర్శనానికి ఆదివారం ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కిషోర్ కుమార్ దంపతులు తన కుమారుడితో కలిసి రాగా, దర్శనం చేసుకునే సమయంలో రెండున్నర సంవత్సరాల హరినాథ్ అనే బాలుడు తప్పిపోగా, స్థానిక అవుట్ పోస్ట్ పోలీసులు తప్పిపోయిన బాలుడు సమాచారాన్ని తెలుసుకొని విషయాన్ని మైక్ అనౌన్స్మెంట్ చేయగా, సంబంధిత బాలుడు తల్లిదండ్రులు రాగా విచారణ చేసి బాలుడిని అప్పగించినట్లు ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు,

# రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం

**వేములవాడ, ప్రభాతవార్త:**
కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక దీపోత్సవం 19వ రోజు ఆదివారం జరిగింది. రాజన్న ఆలయ ఈఓ ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో బీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజల్వన చేసి సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, స్వామివారి ఫొటోను అందజేశారు. వారి వెంట ఏఈఓ జయకుమారి, పర్యవేక్షకులు పూజిత, శ్రీకాంత్ చారి, కూరగాయల శ్రీనివాస్, టి.రాజేశ్వర్, గౌతం తదితరులున్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన

**ఎస్సై ప్రశాంత్ రెడ్డి**
ప్రభాతవార్త కొనరావుపేట



రోడ్డు ప్రమాదాలు సైబర్ సెక్యూరిటీ పై కొనరావుపేట మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం నమోదవుతున్న పలు కేసుల గురించి తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలు వివరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, వాహనాలకి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని వీటిని అతిక్రమిస్తే తమ ప్రణాలికే ముప్పు అని హెచ్చరించారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాల గురించి తెలిపారు. ఈ మధ్య బ్యాంకు అధికారులమని ఆరోగ్య శ్రీ అధికారుమని తెలిపి పలువురు సైబర్ మోసాలకు పాల్పడుతున్న తీరు వివరించారు. పర్సనల్ బ్యాంకు కాత వివరాలు ఓటిపి తదితరవివరాలు ఎవరితోనుపంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికిగురయినట్లయితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలనీ, వీలైనంత తొందరగా పోలీస్ స్టేషన్ కు రావాలని తెలిపారు. అలాగే డయల్ 100 పోలీస్ ఎమర్జెన్సీ సర్వీస్ గురించి వివరించారు. ప్రజల విపత్కర సమయంలో డయల్100వినియోగించుకోవాలని, పోలీస్ వ్యవస్థ 247 ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామం లో ఏవైనా శాంతి భద్రతల సమస్యలు ఉంటె నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఇందులో ఎవరి మధ్య వర్తిత్వం అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు

# కొనరావుపేటలో మెగా వైద్య శిబిరం

కొనరావుపేట ప్రభాతవార్త



కొనరావుపేట మండల కేంద్రంలో ఆదివారం శిరీష మల్టీ స్పెషల్ హాస్పిటల్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ. పిల్లలకు సీజన్ వ్యాధులు వస్తున్నాయని తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు ఈ వైద్య శిబిరంలో సుమారుఈ వైద్య శిబిరంలో 60 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పిల్లల వైద్యులు డాక్టర్ రమేష్.డాక్టర్ రాకేష్ సిబ్బంది రోగులు గ్రామస్తులు పాల్గొన్నారు

## వాసవి కన్యకా పరమేశ్వరి
# ఆలయము వరకు పాద యాత్ర

**పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**
సారంగాపూర్ ప్రభాత వార్త:





జగిత్యాల్ జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో 102 ఆర్యవైశ్య గోత్ర స్తంభాలతో నిర్మితమవుతున్న వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం వరకు ఆధ్యాత్మిక కుటుంబం జగిత్యాల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక పాదయాత్రను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు , మాజీ మంత్రివర్యులు తాటిపత్రి జీవన్ రెడ్డి పెంబట్ల లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పాదయాత్ర ద్వారా వచ్చిన భక్తులకు మండల ఆర్యవైశ్య సంఘం, సారంగాపూర్, ప్రధాన కార్యదర్శి యాసాల మల్లికార్జున్ ఆధ్వర్యంలో రాగిజావ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఆధ్యాత్మిక పాద యాత్ర తో పాటు నిర్మిత ఆలయ ప్రాంగణంలో కోటి వత్తుల దీపోత్సవం , శివాభిషేకం, భజన, గోపూజ , తదితర కార్యక్రమం లు ఘనంగా నిర్వహించినారుఈ కార్యక్రమంలో జగిత్యాల చెందిన ఆధ్యాత్మిక కుటుంబం సభ్యులు , మహిళా సోదరీమణులు, ఆర్యవైశ్యులు , ప్రముఖులు , భక్తులు , మండల ఆర్యవైశ్య నాయకులు , మర్యాల రాజన్న , యాసాల మల్లికార్జున్ ,గుండ సురేష్, వావిలాల శేఖర్ , సుర శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు, దాతలు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## భీమన్న క్షేత్రం... భక్తజన సంద్రం

**- స్వామివారిని దర్శించుకున్న 20వేల మంది భక్తులు**
వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన బీమేశ్వర ఆలయం భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూ లైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. దాదాపు 20వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఐకేపీ కొనుగోలు కేంద్రంలో
# ధాన్యం దొంగతనం

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం లోని ఉల్లంపల్లి గ్రామం లో గల ఐకేపీ కొనుగోలు కేంద్రం లో శనివారం రోజున రాత్రి సమయంలో తమ ధాన్యం దొంగతనం జరిగినట్లు మహిళా రైతు శ్యామకూరి అంజవ్వ తెలిపింది. బాధిత రైతు తెలిపిన వివరాలు ప్రకారం తాను ఐకేపీ కొనుగోలు కేంద్రం లో తాము పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు నిమిత్తం కేంద్రానికి తీసుకు వచ్చామని ఇందులో దాదాపు పది క్వింటాల్లకు పైన్నే ధాన్యం ఎవరో దొంగిలించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# జగిత్యాల వాసికి జాతీయ పురస్కారం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాలకు చెందిన ప్రముఖ కవయిత్రి, కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం ప్రధాన అడ్మిన్ మద్దెల సరోజనకు ఆర్యాణి సకల కళా వేదిక,శ్రీ గౌతమ్మేశ్వర సాహితీ కళా సేవా సంస్థ మంత్రపురి జిల్లా పెద్దపల్లి వారి సంయుక్త ఆధ్వ ర్యంలో నా ఊహలో ఈ కవనం సంకలన ఆవిష్కరణ మరియు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న కవులు కళాకారులు మేధావులు ప్రజ్ఞావంతులకు జాతీయ స్థాయి కీర్తిచక్ర 2025 పురస్కారం అందించడం జరిగింది. సాహితీ సేవా రంగంలో వివిధ కవితల



పోటీలలో పాల్గొని అత్యుత్తమ కవితలు రాసి ప్రతిభను కనబరచినందుకుగాను ఫిల్మ్ భవన్ కరీంనగర్ లో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీపూర్ లో తెలుగు ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న మద్దెల సరోజన జాతీయ స్థాయి కీర్తిచక్ర 2025 పురస్కారం అధ్యక్షులు దూడపాక శ్రీధర్ ,ప్రముఖ సాహితీవేత్తలు డా.వైరాగ్యం ప్రభాకర్,తూము నర్సయ్య, మధుర సమీక్షకులు పొర్ల వేణు గోపాల్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఇందుకుగాను కవయిత్రి మద్దెల సరోజనను కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అయిత అనిత, లక్కారాజు శ్రీ లక్ష్మీ, ములస్తం లావణ్య, పత్తి పాటి రూప లత అభినందనలు తెలిపారు

# కూలీ రేట్లు పెంచకుంటే ఆందోళనలు తప్పవు

### ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచకుంటే నవంబర్ 12 తర్వాత ఆందోళన కార్యక్రమాలతోపాటు అవసరమైతే సమ్మెకు పిలుపునిస్తామని ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్ హెచ్చరించారు. ఆదివారం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో జరిగిన హమాలీ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్‌కు హమాలీ వర్కర్స్‌కు కూలీ రేట్లు పెంచాలని కోరినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. హమాలీ వర్కర్స్‌కు కూలీ రేట్లు పెంచమంటే హమాలీలను దొంగలుగా చిత్రీకరిస్తూ అవమాన పరుస్తున్నారని ఆయన ఆరోపించారు. హమాలీ వర్కర్స్‌కు కూలీ రేట్లు పెంచకుండా వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు నిరక్ష ్యల్లి చేస్తూ శ్రమ దోపిడి, ఆర్థిక దోపిడీ చేస్తూ హమాలీ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ విషయంలో లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని, కమీషనర్ ఈ నెల 12న కరీంనగర్‌లో వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులను, హమాలీ వర్కర్స్ యూనియన్‌తో సమావేశం ఏర్పాటు చేశారని, ఈ సమావేశంలో వెజిటబుల్



వెండర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొని హమాలీ వర్కర్స్‌కు కూలీ రేట్లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, లేకుంటే నవంబర్ 12 తర్వాత హమాలీ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) పక్షాన వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ కు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అవసరమైతే సమ్మెకు పిలుపు నిచ్చి మార్కెట్‌ను బంద్ చేయిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, గాలిపెల్లి సతీష్, రాంచందర్, జానీమియ, బండారి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆకెనపల్లిలో భక్తి పారవశ్యం!

### బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం

గోదావరి ఖని,ప్రభాత వార్త:....

అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామం ఆదివారం భక్తి పారవశ్యంలో మునిగి తేలింది. గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి దాతలుగా గాదె స్రవంతిసుధాకర్ దంపతులు వ్యవహరించారు. విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ దేవతలు మన సంస్కృతికి ప్రాణంఖి: మనాలి ఠాకూర్ ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి మాట్లాడిన మనాలి ఠాకూర్ గారు, గ్రామ దేవతలు కేవలం భక్తి ప్రతీకలు మాత్రమే కాదని, గ్రామాల ఆత్మ, మన సంస్కృతికి ప్రాణం వంటివారని అభివర్ణించారు. ఈ మహోత్సవంలో పాల్గొనడం తన భాగ్యంగా భావిస్తున్నానన్నారు.ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సుభిక్షం నెలకొనాలని, ఆకెనపల్లి గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని భూలక్షి ్మ అమ్మను ప్రార్థించాను" అని ఆమె తెలిపారు. భక్తి, సేవ, సామాజిక బాధ్యతలే మక్కాన్ సింగ్ సేవా సమితికి నిజమైన





బలమని, ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయడమే తమ ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం ఆదివారం కావడంతో పలు రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయం పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల సందడి ఎక్కువ ఉంది ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న ఆని భక్తులు అంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య,ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేసినాను

### జనసేన ఆధ్వర్యంలో

# గోదావరిఖనిలో గుళ్ల వద్ద శుద్ధి

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో అర్ధరాత్రి సమయంలో హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా గ్రామ దేవతలు మైసమ్మ, వేలుపమ్మ, పోచమ్మ అమ్మవార్ల గుళ్లు మొత్తం 46 గుళ్లు కూల్చివేయడం పట్ల హిందూ సమాజం పక్షాన జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావుల మధు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం జనసేన పార్టీ నాయకులు రామ్ నగర్, సింగరేణి ఏరియా ఆసుపత్రి, జ్యోతి నగర్, భగత్ సింగ్ నగర్ ప్రాంతాల్లో కూల్చిన దేవాలయాల వద్ద శుద్ధి కార్యక్రమం చేపట్టారు. గోదావరి గంగాజలంతో శుద్ధి చేసి కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి స్థానిక పోచమ్మ గుడిలో కూడా అమ్మవార్లకు మొక్కలు చెల్లించి, ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి ఆపదలు కలగకుండా కాపాడమని భక్తి భావంతో ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు మంథని శ్రావణ్, మంగ, వడ్లకొండ రవీందర్ గౌడ్, తుంగపెల్లి కుమార్, షంషీర్, మార్క ఆశ్రిత్ గౌడ్, ఎడ్ల లోకేష్, రాంచందర్, తిగుట్ల మనోజ్, సాయి, వరుణ్, రాకేష్, వంశీ తదితరులున్నారు.

మంథని వార్త

### జాతీయ కరాటే పోటీలలో

# మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని ప్రభాతవార్త:



జాతీయ కరాటే పోటీలలో మంథని పట్టణానికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇటీవలే కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ కరాటే పోటీలలో మంథని విద్యార్థులు ప్రతిభ చాటినట్లు కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య పేర్కొన్నారు. కటా, కుమితే విభాగాలలో ఎండి తహసిన్ తైబా, రిషి, శివ, నిహారిక, నిషిత్ బంగారు పతకాలు సాధించగా, మనోజ్ఞ, సహస్ర, మనస్వి వెండి పతకాలు సాధించారు. వీరిని షిటోరియా , సికో, కాయ్, కియో ఇండియా అధ్యక్షుడు భరత్ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ షిటోరియా, సికో, కాయ్ ప్రతినిధి పాలకుర్తి పాపయ్య, తెలంగాణ కార్యనిర్వహణ అధ్యక్షుడు గుంటుపల్లి సమ్మయ్య, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇప్ప శ్రీనివాస్, మల్యాల రామస్వామి, ఇన్స్ట్రక్టర్స్ రాకేష్, శివాని, శివ గణేష్, విష్ణు హర్షవర్ధన్, హాసిని, తదితరులు అభినందించారు.

# క్రియేటివ్ డిజిటల్ అవార్డు అందుకున్న నిఖిల్

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణానికి చెందిన వ్యక్తికి అరుదైన గౌరవం దక్కింది. పట్టణానికి చెందిన నిఖిల్ ఓషివ్‌కు క్రియేటివ్ డిజిటల్ మార్కెటర్ ఆఫ్ ది ఇయర్ 2025 గా ఎంపికైనట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిజిటల్ మార్కె టింగ్ లో భారత యువత ఎదగాలని, సొంత బ్రాండ్ గా నిలవాలని ఆయన సూచించారు. జాతీయస్థాయిలో విశేషమైన గౌరవం దక్కినందుకు అయనను మంథని వాణిజ్య వ్యాపారస్తులు అభినందించారు

# సిఐటియు జిల్లా మహాసభల కరపత్రం విడుదల

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 15, 16 తేదీల్లో జరుగనున్న సిఐటియు జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలని రామగుండం సిఐటియు ఆఫీసులో కరపత్రంను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కోశాధికారి ఏం రామాచారి మాట్లాడుతూ మహాసభల మొదటి రోజు ర్యాలీ, బహిరంగ సభ, రెండో రోజు ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాలుగా చేసిన పోరాటాలు సమీక్షించుకుని భవిష్యత్తులో చేయబోయే పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ రావు, గుండు కనకయ్య, మగ్గిడి ఎల్లయ్య, మార్త పోచం, కీర్తి వెంకటేష్, ఆత్రం రమేష్, సమ్మయ్య, పల్లికొండ శ్రీనివాస్, కూనారం సంతోష్ తదితరులున్నారు.



# హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా గుళ్ల కూల్చివేత

## హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో
## గుళ్ల వద్ద శుద్ధి కార్యక్రమాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా గోదావరిఖనిలో అర్ధరాత్రి సమయంలో గ్రామ దేవతలు మైసమ్మ, వేలుపమ్మ, పోచమ్మ అమ్మవార్ల గుళ్ల మొత్తం 46 గుళ్లను కూల్చివేశారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో గుళ్ల వద్ద శుద్ధి కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి పాల్గొని జీఎం కాలనీ, రాంనగర్, విద్యానగర్, గాంధీనగర్, లెనిన్‌నగర్ ప్రాంతాల్లో కూల్చిన దేవాలయాల వద్ద శుద్ధి కార్యక్రమం చేపట్టారు. అమ్మవార్లకు మొక్కలు చెల్లించి, ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి ఆపదలు కలగకుండా కాపాడమని భక్తి భావంతో ప్రార్థించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ హిందూ ఆరాధన స్థలాలను కూల్చివేయడం అత్యంత ఘోరమైన చర్యని, ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను ఇక సహించమన్నారు. ఈ



కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి, పిడుగు కృష్ణ, మచ్చ విశ్వాస్, బండారి శ్యాం కుమార్, బియ్యాల మహేందర్, జక్కని బాలు, జక్కుల ప్రవీణ్, పద్మ, గుండబోయిన గట్టయ్య, చిందం భాస్కర్, జనగామ శివరాం, ఇరుగురాల శివ, కొమురవెల్లి విశ్వనాథ్, అందె రాజ్ కుమార్ చారి, మీస వికాస్, బుంగ మహేష్ తదితరులున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో మండల కాంగ్రెస్ నాయకులు

పెగడపల్లి, ప్రభాతవార్త:



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో మండల కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఆదివారం ప్రచారంలో పాల్గొన్నారు. హైదరాబాద్ లోని సోమాజిగూడ ,ఎల్లారెడ్డి గూడ అంబేద్కర్ కాలనీ లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల నాయకులు చాట్ల విజయభాస్కర్, నీరటి రాజుకుమార్, ఎద్ద శ్యాం సుందర్ రెడ్డి, ముదుగంటి పవన్ రెడ్డి ,విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీర్‌పూర్ మండలం లో గుప్త నిధుల కలకాలం

### గుప్త నిధుల వేటలో వ్యక్తి మృతి



బీర్‌పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కండ్లపల్లి కి చెందిన శ్రీరాముల నవత భర్త మల్లేష్ ఇంటిలో గుప్త నిధుల వేట వ్యక్తి మృతి చెందడంతో మండలంలో కలకాలం రేగింది. శ్రీరాముల నవత ఇంటిలో గుప్త నిధులు ఉన్నాయని వాటిని వెలికి తీయడానికి అనంతరం కు చెందిన నారావేని మొగిలి (51) ని , గోవిందుల పల్లెకు చెందిన వరికొప్పుల సోమయ్య నీ, దమ్మన్నపేటకు చెందిన బైరవని రాజును పిలిపిం చారు. వీరంతా కలిసి నవత ఇంట్లో 8 ఫీట్ల లోతు వరకు గుంతను తవ్వారు. గుంత నుండి పైకి ఎక్కే క్రమంలో మృతుడు నారవేణి మొగిలి(51) చెయ్యి కరెంటు బోర్డు ఫీజు వైర్ కు తగిలి కరెంట్ షాక్ కొట్టడంతో అక్కడున్నవారు వెంటనే అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడని తెలిపారు. తన భర్త మరణం పై తగిన చర్యలు తీసుకోవాలని మృతిని భార్య అనంతరం గ్రామానికి చెందిన నారవేణి లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని సందర్శించి జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్,బీర్ పూర్ ఎస్.ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మతిస్థిమితం లేనివృద్ధునికి
## కట్ట శివకుమార్ దాతృత్వం

### మానవత్వం చాటుకున్న గో సేన యూత్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో రోడ్డుపై చలిలో గజగజా వణుకుతూ ఒంటిపై వస్త్రాలు లేకుండా వెళ్తున్న వ్యక్తిని గమనించి మానవత్వం చాటుకున్న గో సేన యూత్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కట్ట శివకుమార్ అతని పరిస్థితిని తెలుసుకొని చెలించిపోయి వెంటనే కొత్త బట్టలు తెప్పించి తొడిగి, అప్పట కప్పుడు అల్పాహారం అందించి ఆకలి తీర్చారు ఈ సందర్భంగా కట్ట శివకుమార్ మాట్లాడుతూ అనాధలను, ఆకలితో ఉన్నవారిని, ఆదుకోవడంలో ఎంతో తృప్తి ఉందని, చనిపోయిన తల్లిదండ్రుల ఫోటోకి దండం పెట్టడం కాదుబతికున్న తల్లిదండ్రులకు అన్నం పెట్టాలని, తల్లిదండ్రులను విస్మరించకుండా ఉంటే, ముక్కోటి దేవతలకుసేవచేసినట్టే, మానవసేవయే, మాధవ సేవ అని అన్నారు, అంతేకాకుండా గోవులకు సేవ చేయడం వాటిని రక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ఈ సందర్భంగా కట్టశివకుమార్ వృద్ధుని పట్ల చూపించిన దాతృత్వం పై పలువురు అభినందించారు.

## చవితి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



భానువారసే కార్తీక మాసం శుక్ల పక్షం చవితి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవ, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తెలిపారు అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి,ఎల్ల మెల్లి సత్యనారాయణ, రాజేష్, సత్యనా రాయణ, మహేందర్, మదన్, అర్చకులు నరేష్ పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## విద్యుత్ వినియోగదారుల
## సమస్యలు పరిష్కార వేదిక

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడును. తేదీ 11.11.2025 (మంగళవారం) నేరెళ్ల అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం లో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు వేదిక నిర్వహించబడును. కార్యక్రమంలో వినియోగదారుల విద్యుత్ సంబంధిత సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోబడతాయి. ధర్మపురి సబ్ డివిజన్ పరిధిలోని ధర్మపురి, బుగ్గారం, రాజారంపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విద్యుత్ వినియోగదారుల సమస్యలు ఫిర్యాదులు పరిష్కార ఫోరమ్ (సి జి ఆర్ ఎఫ్) చైర్‌పర్సన్ శ్రీ ఎరుకల నారాయణ నిజామాబాద్ వారు తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారు. కావున, వినియోగదారులు తమ సమస్యలను ప్రత్యక్షంగా వివరించి పరిష్కారానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేయబడింది.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని రచించిన డా. బీఆర్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటు ఆయన ఆశయ సాధనకు కృషి చెయ్యాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కండ్లె గౌతం కృష్ణారావు అన్నారు. మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ఆద్వర్యం లో నిర్వహిస్తున్న ఆదివారం అంబేద్కర్ నామ స్మరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌతం కృష్ణారావు విచ్చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ నామ స్మరణ కార్యక్రమానికి విచ్చేసిన సభ్యులతో రాజ్యాంగ పీఠికను చదువుతూ ప్రతిజ్ఞ చేపించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం లో రాజ్యాంగాన్ని పూర్తిగా అమలుపరచకపోవటం వల్లనే ఫలాలు అందుకోలేకపోతున్నామన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాన్పెల్లి హనుమండ్లు, అధ్యాపకులు కొండ్ర తిరుపతి, మాజీ సర్పంచ్ కచ్చు లక్ష్మీ కొమురయ్య, బాబు జగ్జీవన్ రామ్ సంఘం గౌరవ అధ్యక్షులు తాండ్ర కిరణ్, సామాజిక సేవకులు చౌటపెల్లి తిరుపతి, కుమ్మరి సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చెవుల సంతోష్, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు గంగాధర మధుసూదన్, బోజనపు శ్రీనివాస్, నలువాల అంజయ్య, సామల వీరస్వామి, లచ్చయ్య, గంగాధర్, రాకేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో
## కార్తీక వనభోజనాలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండల కేంద్రంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం శ్రీ కోదండ రామాలయంలో ఉసిరి చెట్టు కింద కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో గత చాలా సంవత్సరాల నుంచి కార్తీక ఉసిరి వనభోజనాల కార్యక్రమాలను ఆలయ అధ్యక్షుడు పెండెం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ సంప్రదాయ పద్ధతిలోనే కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పెండెం శ్రీకాంత్ తెలిపారు.

# 'కట్టు కోసం వస్తే... కాలు తీసేస్తా'

❖బాధితుని పట్ల దుర్భాషలాడిన ప్రభుత్వ వైద్యుడు

❖పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల్లో కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక చొరవ తీసుకొని డాక్టర్లను ప్రోత్సహిస్తూ రాష్ట్రంలోనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన నేపథ్యంలో ఓ డాక్టర్ బాధితుని పట్ల దురుసుగా ప్రవర్తించడం చర్చనీయాంశం అయ్యింది. 'మరో సారి కట్టు కోసం వస్తే... కాలు తీసేస్తా' అని వైద్యుడు అన్న వైనం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. ప్రభాతవార్త ప్రతినిధికి బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామానికి చెందిన ఈదునూరి నంబయ్య కుడి కాలు బొటన వేలుకు ఇన్ఫెక్షన్ కాగా గత 15 రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీ జరిగింది. దీంతో నంబయ్య రోజు వారిగా బ్యాండేజ్ కోసం వస్తే డాక్టర్ కిరణ్ తన పట్ల నిర్లక్ష్యంతో నీకు కట్టు కట్టనని దురుసుగా చెప్పడమే కాకుండా చివరి బ్రతిమిలాడగా, కింద పడి ఉన్న వేస్ట్ కాటన్‌తో కట్టు కట్టి పంపించాడని తెలిపాడు. వేస్ట్ కాటన్‌తో కట్టు కట్టడంతో మరుసటి రోజు తన కాలుకు మళ్లీ ఇన్ఫెక్షన్ ఎక్కువయ్యిందని బాధితుడు వాపోయాడు. ఈ క్రమంలో మళ్లీ డాక్టర్ వద్దకు వెళ్లగా మళ్లీ కట్టు కోసమని వస్తే నీ కాలు తీసేస్తానని ఇష్టం వచ్చినట్లు తిట్టి, ఎవరికి చెప్పుకుంటావో... చెప్పుకోమంటూ ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడదని నంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలిపేందుకు ఓవైపు జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ కృషి చేస్తుంటే ఇలాంటి ఘటన ఒకటి చోటు చేసుకోవడం చర్చనీయాంశం మారింది. వైద్యులు ఇలా ఓ రోగి పట్ల దురుసుగా ప్రవర్తించడంపై విమర్శలు వస్తున్నాయి. కాగా గతంలో డాక్టర్ కిరణ్ ఇటు రోగులతో, అటు పోలీసులతో సైతం వాగ్వివాదానికి దిగిన సందర్భాలు సైతం అనేకమున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయంపై ప్రభాతవార్త ప్రతినిధి స్వయంగా పేషంట్‌తో కలిసి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌ను కలిసి వివరించగా, జరిగిన పరిస్థితి వివరాలు తెలియజేయగా, వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే శాఖపరంగా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఈ సంఘటనపై విచారణ జరిపి, డాక్టర్‌ను విధుల నుంచి తొలగించాలని బాధితుడు, పలువురు రోగులు అధికారులను కోరారు.

# ఆధార్ సేవలకు మోక్షమెప్పుడో?

AADHAAR

■ మూడేళ్లగా పనిచేయని ఆధార్ సెంటర్

■ ఇబ్బంది పడుతున్న 28 గ్రామాల ప్రజలు

కోనరావుపేట ప్రభాతవార్త



కోనరావుపేటమండలకేంద్రంలో ఏర్పాటు చేసినఆధార్ నమోదు కేంద్రం కొన్నిరోజులుగా పనిచేయ కపోవడంతో అన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు మూడేళ్లుగా మూసి ఉండ డంతో ఆధార్ సేవలకోసం మండల ప్రజలు అవస్త లు పడుతున్నారు. మండలంలోని 28 గ్రామాలకు కలిపి ఒకే ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యా లయం పక్కన ఏర్పాటు చేసిన ఈ సెంటర్ లో అన్ని గ్రామాల ప్రజలకు ఆధార్ సేవలు అందుతుండేవి. , ఆధార్ నమోదు, ఆధార్ లో చిరునామా, వయస్సు, పేరులో తప్పులు జిల్లా కేంద్రం మార్పిడి తదితర అన్ని రకాల సేవలు అం దుతుండేవి. 2022 మార్చినుంచి ఆధార్ సేవలునిలిచిపోయాయి. ప్రతి రోజూ వివిధ గ్రామాల నుంచి ప్రజలు వచ్చి తిరిగి వెళ్తున్నారు.

## ■ ఆధార్ కు సేవలు కరువు

2015 ముందుకంటే ఆధార్ గుర్తింపుకార్డు పొందిన వారు యూఐడీఏఐ ఆదేశాల ప్రకారం సంబంధిత పత్రాలతో తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలి. 15 ఏళ్ల చిన్నారులు బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాలి. ఇందుకోసం సదరు వ్యక్తులు ఆధార్ నమోదు కేం ద్రానికి వెళ్లాలి. ఉమ్మడి జిల్లా పేరును మార్చి నూతన జిల్లా చేర్చాలంటే ఆధార్ సెంటర్ కు వెళ్లాలి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వస్తే ఆధార్ సెంటర్ మూసేసి ఉంటుంది.

## ■ మూడేళ్లగా తిప్పలు

కోనరావుపేట మండలంలో గత 36 నెలలుగా ఆధార్ సెంటర్ పని చేయకపోవడంతో జిల్లా కేంద్రానికి వెళ్లి ఆధార్ ను సరి చేసుకుంటున్నారు కొందరు పిల్లలకు ఆధార్ కోసం ఇక్కట్లు పడుతూ జిల్లా కేంద్రానికి వెళ్తున్నారు రోజు గ్రామాల నుంచి రావడం, తాళంవేసి ఉండ డంతో తిరిగి వెళ్లిపోవడం జరుగుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆధార్ కేంద్రని వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

## ■ సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్తున్నాం

లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు నరేష్ నాయక్

మండలకేంద్రంలోఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ మూడేళ్ల నుంచి పనిచే యడంలేదు. కోనరావుపే టలో ఎప్పుడూ తాళం వేసే ఉంటుంది. దీంతో సిరిసిల్లకు వెళ్లాల్సి వస్తోంది. మారుమూల గ్రామాల ప్రజలు, గిరిజన తండాల ప్రజలు రావడానికి, వెళ్లేందుకు ఇబ్బందులు పడుతు న్నారు. అధికారులు స్పందించి ఆధార్ సెంటర్ వినియోగంలోకి వచ్చేలా చూడాలి.

## ■ ప్రారంభానికి చర్యలు

తాసిల్దార్ వరలక్ష్మి

కోనరావుపేటలో ఆధార్ సేవలను పునరుద్ధ రిస్తాం. కొన్ని కారణాలతో మండలకేంద్రం లోని ఆధార్ నమోదుకేంద్రం సేవలను నిలిపి వేశారు త్వరలోనే ఆధార్ సేవలు ప్రారంభమవుతాయి.

# తిమ్మాపూర్ ఉపాధ్యాయురాలుకి అవార్డు ప్రధానం

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండలం తిమ్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు స్వరాజ్యలక్ష్మి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకుంది. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అవార్డుల ప్రధానం చేశారు. అక్టోబర్ 5 అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురుదేవోభవ నేషనల్ అవార్డుల ప్రధానోత్స వ కార్యక్రమం ప్రగతి ఫౌండేషన్ వారి ద్వారా ఆదివారం నిర్వహించారు. ఈ సంస్థ వారు గత 20 సంవత్సరములుగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సన్మానించడం జరుగుతుంది. ఈ అవార్డుల ప్రధానోత్స వ కార్యక్రమానికి మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎంపీ ఆర్. కృష్ణయ్య హాజరై అవార్డుల ప్రధాన చేశారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలు స్వరాజ్యలక్ష్మి మండల ఉపాధ్యాయులు అభినందించారు.



# అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 25వ వార్డులో 10 లక్షల నిధులతో చేపట్టిన సీసీ డ్రైన్ అభివృద్ధి పనులని పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పనులు నాణ్యతలో చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి జగిత్యాల కు 62.50 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగింది అని, అతిత్వరలో పనులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు పూర్తి చేస్తామని అన్నారు. పట్టణంలో సి సి రోడ్డు డ్రైనేజీ సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం గా ప్రణాళిక బద్ధంగా పనులు చేపడుతున్నాం అని అన్నారు.

# మొదలు కాని తాత్కాలిక రోడ్డు పనులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ప్రాంత ప్రజలకు శాపములా పరిణమించింది. వర్షాలు తగ్గుముఖం పట్టిన గంభీరావుపేట మండలం లింగన్నపేట తాత్కాలిక రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారుల అలసత్వం ప్రాంత నాయకుల బాధ్యతారాహిత్యం నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం రెండేళ్లగా పూర్తి కాకపోవడం, ప్రతి ఏటా తాత్కాలికంగా వేసిన రోడ్డు వరద ఉధృతికి కొట్టుకపోవడం ఆనవాయితీగా మారింది. మండల పరిధిలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు ఉప్పొంగి ప్రవహించి గంభీరావుపేట మండలం లింగన్నపేట తాత్కాలిక రహదారి వరద నీటితో కొట్టుకపోయి మూడు నెలలుగా ప్రాంత ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రం మీదుగా నడిచే బస్సులు సరైన సమయంలో నడవక నిత్యం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. సిద్దిపేట కామారెడ్డి కి ప్రధాన రహదారైనా లింగన్నపేట లో లెవెల్ బ్రిడ్జి అనాలోచిత నిర్ణయాలతో కూల్చివేయడం నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు రెండేళ్లగా పిల్లర్ దశలోనే ములగడం ప్రతి ఏటా ప్రాంత ప్రజల రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. ప్రతి ఏటా కురిసిన భారీ వర్షాలకు ఎగువ మానేరు ప్రాజెక్టు ద్వారా వచ్చిన వరద నీటితో తాత్కాలిక రోడ్డు కొట్టుకపోవడం ఇక్కడ ఆనవాయితీగా మారింది. అప్పటి పూర్తి తాత్కాలిక రోడ్డు మరమ్మతులు చేయడం, ఆ తదుపరి వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు తాత్కాలిక రోడ్డు కొట్టుకపోవడం తప్ప నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి త్వరిగతిన పూర్తికి తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టు రెండు నెలలుగా నాన్ స్టాప్ గా పరవాళ్ళు తొక్కి ఇటీవల వర్షాలు తగ్గుముఖం పట్టి వాగు పై పులు సరిచేసి తాత్కాలిక రోడ్డు వేసే క్రమంలో ముంత తుఫాన్ ప్రభావంతో రెండు రోజులు భారీ వర్షాలకు తాత్కాలికంగా వేసిన రోడ్డుకు బుంగ పడింది. వర్షాలు తగ్గుముఖం పట్టి 10 రోజులు కావస్తున్న తాత్కాలిక రోడ్డు పనులకు మోక్షం కలగక మండల కేంద్రానికి, మండల కేంద్రం మీదుగా వెళ్లడానికి పలు అవస్థలు పడుతున్నట్లు ప్రాంత ప్రజలు వాపోతున్నారు. తక్షణము తాత్కాలిక రోడ్డు పనులు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.